నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 07, మార్చి 2023 | 16 పేజీలు





16లో...

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 6 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా



కోట్లలో పేరుకుపోతున్న కమీషన్ బకాయిలు

చేతులు దులుపుకుంటున్న అధికారులు

చేసిన శ్రమకు దక్కని ఫలితం

యాదాద్రి జిల్లాలో పేరుకుపోయిన రూ.24.75కోట్ల బకాయిలు

# కొరవడిన అధికారుల.. పర్యవేక్షణ

గుండాల, ప్రభాతవార్త : శ్రమను ధార పోసి నెలలు గడిచి పోతున్నా.. శ్రమకు తగ్గ ఫలితం లభించపోతుండడంతో అందుకు బాధ్యులైన అధికారులపై కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తు న్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత మూడు సీజన్‌లకు సంబంధించిన సుమారుగా రూ.24.75 కోట్ల కమిషన్ డబ్బులు అందించకుండా దాట వేస్తున్నారు. ఫలితంగా నిర్వాహకులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు.

2 లో..




2లో...

# కొండమడుగు గ్రామాన్ని సందర్శించిన త్రిపుర మాజీ సిఎం బిప్లబ్ కుమార్

బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామాన్ని సోమవారం త్రిపుర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా గ్రామాన్ని సందర్శించి పేద ప్రజలు



# దర్జీ వృత్తికి తగ్గిన ఆదరణ

ఉపాధి కోల్పోతున్న టైలర్లు

జీవనోపాధి కోసం పట్టణాలకు వలస

కొరవడిన ప్రభుత్వ ప్రోత్సాహకం

2లో...

నడిగూడెం, ప్రభాతవార్త : గ్రామాల్లో దర్జీ వృత్తికి ఆదరణ తగ్గడంతో ఉపాధి కోల్పోయారు. గ్రామాల్లో వేళ్ల మీద లెక్కపెట్టే సంఖ్యలో నేడు టైలర్లు ఉన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం సరైన వ్యాపారం లేక ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. దశాబ్దకాలంగా గ్రామాల్లో దర్జీలు వృత్తిని వదిలేసి పట్టణాలు, నగరాలకు వలస వెళ్లి ఏదో ఒక పని చేసుకుని బతుకుతున్నారు. జీవనోపాధికి పొట్ట చేతబట్టుకుని వెళ్లక తప్పడం లేదు. నేటి ఆధునిక యుగంలో రెడీమేడ్ రంగానికి ప్రాధాన్యత ఏర్పడింది. యువతీ యువకులు రెడీమేడ్ డ్రెస్‌లకు అలవాటు పడడంతో టైలర్ వృత్తికి ఆదరణ కొరవడింది. దీంతో దర్జీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.



16లో...

# ఆలేరులో గులాబీ జెండా ఎగురవేస్తాం

-ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని అధిఖ్యంతో ఆలేరు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తామని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి కార్యకర్తల మధ్య కుండ బద్దల కొట్టినట్లు చెప్పారు. సోమవారం ఆమె గుండాల మండలం కేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు



# ఎంపీగా కోమటిరెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలి

తనను చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సీనియర్ నేత, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే ఆ పదవికి అనర్హుడిగా ప్రకటించాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో తన తండ్రి చెరుకు ఉషాగౌడ్ వర్ధంతి కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొని నివాళులర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు.

16లో...

# కొరవడిన అధికారుల పర్యవేక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

రికార్డు స్థాయిలో పండించిన పండించిన ధాన్యాన్ని అందుబాటులో కొనుగోలు చేయాలని బృహత్కార లక్ష్యంతో ప్రభుత్వం గత కొంతకాలంగా పీఏసీఎస్, ఐకేపీ, ఏఎంసీ సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోళ్ళకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా యాదాద్రి జిల్లాలో 2021 -2022 రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు నిర్వహణలో భాగంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో 197 కేంద్రాలు ఏర్పాటు చేసి లక్ష 44 వేల 126 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఐకేపీ ఆధ్వర్యంలో 85 కేంద్రాలలో ఏర్పాటు చేసి 54వేల 560 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఏఎంసీ ఆధ్వర్యంలో 5 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఆరువేల 765 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశారు. 2021 -22 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు నిర్వహణలో భాగంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో 182 కేంద్రాల ఏర్పాటు చేసి లక్ష 82 వేల 988 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఐకేపీ ఆధ్వర్యంలో 92 కేంద్రాలను ఏర్పాటు చేసి లక్ష 82వేల 200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఏఎంసీ ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 93 వేల 200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశారు. అలాగే 2022 -23 ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు నిర్వహణలో భాగంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో 205 కేంద్రాల ఏర్పాటు చేసి లక్ష 96 వేల 938 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఐకేపీ ఆధ్వర్యంలో 81 కేద్రాలను ఏర్పాటు చేసి 77వేల 683 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఏఎంసీ ఆధ్వర్యంలో 2 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 2 వేల 867 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో 10 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 7729 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేశారు. ఇందుకు గాను రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు ఎగుమతి చేసినందుకు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు క్వింటాలుకు రూ.32 చొప్పున యాదాద్రి భువనగిరి జిల్లాలో 24 కోట్ల 75 లక్షల 91 వేల 40 రూపాయలను కమిషన్ రూపకంగా ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. అదే గుండాల మండలంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో 2018 రబీ సీజన్ నుంచి 2022 ఖరీఫ్ సీజన్ వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించినందుకు గాను ప్రభుత్వం నుంచి ఒక కోటి లక్ష 16వేల 454 రూపాయలు కమీషన్ రూపకంగా ప్రభుత్వం నుంచి అందాల్సి ఉండగా ఇప్పటి వరకు 68లక్షల 34 వేల 301 రూపాయలు అందింది. మరో 32 లక్షల 82 వేల 153 రూపాయలు ప్రభుత్వం నుండి ధాన్యం కొనుగోలు సంబంధించిన కమిషన్ రావాల్సి ఉంది. ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు ఎగుమతి చేసి ముచ్చటగా మూడు సీజన్లు గడిచిపోతున్న కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు అందాల్సిన కమిషన్ నేటికి అందలేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు కమిషన్ అందించాల్సిన సంబంధిత అధికారులు సైతం ఏళ్ళు గడిచిపోతున్న నిర్లక్ష్యం చూపడమే కాకుండా చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫలితంగా కేంద్రాల నిర్వాహకులు ఎన్నో వ్యయ ప్రయాసలను ఎదుర్కొని ధాన్యం కొనుగోళ్ళను పూర్తి చేసిన కమిషన్ చెల్లింపులకు కనికరం చూపే నాథుడే కరువయ్యారు. రికార్డు స్థాయిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు 2017 -18 సంవత్సరంలో 8.66 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, 2018 -19లో 13.43 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, 2019 -20 సంవత్సరంలో 19.08లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 2020 -21 సంవత్సరంలో 26.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, 2021 -22 సంవత్సరంలో 18.07 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎగుమతి చేసినట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.

ఇది ఇలా ఉండగా కొన్ని ఐకేపీ ధాన్య కొనుగోలు కేంద్రాల్లో సీజన్ ఒకసారి నిర్వాహకులు మారుతున్న సందర్భాలు సైతం ఉన్నాయి. సదరు సీజన్లో కేంద్ర నిర్వాహణకు చేసిన ఖర్చులను అప్పు, సప్పు చేసి చెల్లించి ప్రభుత్వం నుండి కమిషన్ వచ్చిన తరువాత తీసుకోవాల్సిన దుస్థితి దాపురించింది.

# దర్జీ వృత్తికి తగ్గిన ఆదరణ

(మొదటి పేజీ తరువాయి..)

ఏళ్ల తరబడి టైలరింగ్ వృత్తిని నమ్ముకుని కుటుంబాలను పోషించుకున్నారు. వృత్తిలో ఎంతో నైపుణ్యాన్ని సాధించారు. ఒకప్పుడు సూది, దారం ఉపయోగించి దుస్తులను కట్టుకునే వారు. జర్మనీ దేశానికి చెందిన విలియం హౌవే తన భార్య దుస్తులు కుడుతున్నప్పుడు పడుతున్న ఇబ్బందులు ప్రత్యక్షంగా చూశాడు. ఎలాగైనా కుట్టు మిషన్‌ను కనుగొనాలని 11 నెలల పాటు కృషి చేశాడు, చివరికి 1846, ఫిబ్రవరి 28న కుట్టుమిషన్‌ను కనిపెట్టారు. నాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా కుట్టు మిషన్లు వినియోగంలోకి వచ్చాయి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ప్రపంచ టైలర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఒక టైలర్, మరో 10 మందికి శిక్షణ ఇచ్చి ఎంతో మంది టైలర్లను తయారు చేసి ఉపాధి అవకాశాలకు మార్గం చూపారు. పొద్దస్తమానం కష్టపడి పదో, పరక సంపాదించుకుని జీవిస్తున్న టైలర్లు నేడు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా గ్రామాల్లో దర్జీ వృత్తికి ఆదరణ తగ్గడంతో ఉపాధి కోల్పోయారు. గ్రామాల్లో వేళ్ల మీద లెక్కపెట్టే సంఖ్యలో నేడు టైలర్లు ఉన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహం సరైన వ్యాపారం లేక ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు. దశాబ్దం కాలంగా గ్రామాల్లో దర్జీలు వృత్తిని వదిలేసి పట్టణాలు, నగరాలకు వలస వెళ్లి ఏదో ఒక పని చేసుకుని బతుకుతున్నారు. జీవనోపాధికి పొట్ట చేతబట్టుకుని వెళ్లక తప్పడం లేదు. నేటి ఆధునిక యుగంలో రెడీమేడ్ రంగానికి ప్రాధాన్యత ఏర్పడింది. యువతీ యువకులు రెడీమేడ్ డ్రెస్‌లకు అలవాటు పడడంతో టైలర్ వృత్తికి ఆదరణ కొరవడింది. దీంతో దర్జీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మరో వృత్తి చేసుకోలేక టైలర్ వృత్తి సరిగా సాగక పట్టణాలకు వలస వెళ్లక తప్పడం లేదు. వారి జీవనం భారంగా పరిణమించింది. పాలకుల ప్రోత్సాహం కొరవడడంతో వయస్సు మీద పడిన వారు ఖాళీగా ఇళ్ల వద్దనే ఉంటున్నారు. రెడీమేడ్ డ్రెస్‌ల దుకాణాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఒకప్పుడు పట్టణాలు, నగరాలకే పరిమితమైన రెడీమేడ్ దుస్తుల దుకాణాలు నేడు గ్రామాలకు సైతం విస్తరించడంతో దర్జీలకు పాలుపోని పరిస్థితి ఏర్పడింది. పిల్లలు, విద్యార్థులు, యువతీ యువకులతో పాటు వృద్ధులకు సరిపోను రెడీమేడ్ దుస్తులు దుకాణాల్లో అందుబాటులో ఉండడంతో దర్జీల వైపు చూసే నాధుడే కరువయ్యారు. దీంతో టైలర్లు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. కొంత కాలంగా మంచి రోజులు రాకపోతాయా అని ఎదురు చూసిన దర్జీలకు నిరాశే ఎదురవుతుంది. ఇదిలా ఉండగా దుస్తులు కుట్టేందుకు ఉపయోగించే మెటీరియల్ ధరలు కూడా పెరిగాయి. ఈ క్రమంలో వారిపై మరింత భారం పడుతుంది. దుస్తులు కుట్టినందుకు ధరలు పెంచడంతో రెడీమేడ్ దుస్తులే మంచిదంటూ టైలర్ల వద్దకు వెళ్లే వారి సంఖ్య మరింత తగ్గింది. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ కొంత కాలం దర్జీలు కుట్టారు. ప్రస్తుతం యూనిఫామ్స్ కూడా తమ వద్ద కుట్టించడం లేదని వారు వాపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు యూనిఫామ్స్ కూడా వారే తెచ్చి విద్యార్థులకు అందజేస్తుండడంతో మరింత నష్టపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు దర్జీలు అద్దె భవనాల్లో టైలర్ షాప్‌లను నిర్వహిస్తున్నారు. ఆదాయ మార్గాలు తగ్గడంతో అద్దె భవనాలను ఖాళీ చేసి ఇళ్లలోనే దుకాణాలను నిర్వహించుకుంటున్న పరిస్థితి ఏర్పడింది. రెడీమేడ్ రంగంలో పోటీ తట్టుకోలేకపోతున్నారు. ఒక వైపు కిరాయి భవనాల అద్దెలు చెల్లించలేక మరో వైపు విద్యుత్ చార్జీలు, మెటీరియల్ ధరలు పెరగడంతో దర్జీ వృత్తికి స్వస్తి పలికి వలస వెళ్లక తప్పడం లేదు. ఏదో ఒక పని చేసుకుని పట్టణాలు, నగరాల్లో ఉంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఏళ్ల తరబడి టైలర్ వృత్తిపై ఆధారపడిన వారికి అనారోగ్య సమస్యలు కూడా వెంటాడుస్తున్నాయి. కంటి చూపు దెబ్బతినడంతో పాటు వెన్ను నొప్పి తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రభుత్వం నుండి ప్రోత్సాహం కొరవడిందని పలువురు దర్జీలు అంటున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్ని టైలర్లకు వర్తించేలా చూడాలంటున్నారు. 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బ్యాంకుల నుండి రుణ సౌకర్యం కల్పించి దర్జీ వృత్తిని ప్రోత్సహించాలంటున్నారు. పోటీతత్వం పెరగడంతో తట్టుకోవాలంటే టైలర్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో రానున్న రోజుల్లో గ్రామాల్లో దర్జీ వృత్తి కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. ఇప్పటికే గ్రామాల్లో పలు రకాల చేతి వృత్తులు కనుమరుగు అయిన పరిస్థితి తెలిసిందే. ఆధునిక యుగంలో యంత్రాలను విరివిగా వాడడంతో పలు చేతి వృత్తులు అంతరించిపోయాయి. దర్జీ వృత్తిని కాపాడేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతైనా అవసరమని పలువురు దర్జీలు అంటున్నారు.

**సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి: జలీల్, టైలర్**



గ్రామాల్లో దర్జీ వృత్తి అంతరించి పోతుంది. రెడీ మేడ్ రంగంతో పోటీ పడలేకపోతున్నాం. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు టైలర్లకు వర్తింపజేయాలి. 50 ఏళ్లు నిండిన టైలర్లందరికీ పెన్షన్లు మంజూరు చేయాలి. ప్రభుత్వం ప్రోత్సహించి దర్జీ వృత్తికి తిరిగి ఆదరణ కలిగేలా చర్యలు తీసుకోవాలి. లేని పక్షంలో రాను రాను దర్జీ వృత్తిపై ఆధారపడిన వారికి ఇబ్బందులు తప్పవు. ఎంతో మంది దశాబ్దాలుగా టైలర్లుగా పనిచేస్తూ ఎదుగు బొదుగు లేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ప్రోత్సహించాలి.



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట్టపల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మీ నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొండమడుగు గ్రామాన్ని సందర్శించిన త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్

(మొదటి పేజీ తరువాయి..)

పడుతున్నటువంటి బాధలు తెలుసుకోవడానికి గ్రామంలో నిరుపేద కుటుంబం అయిన పంజాల రామచంద్రయ్య నివాసాన్ని సందర్శించారు. వారి ఇంట్లో మధ్యాహ్న భోజన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. పేద ప్రజలు పడుతున్న బాధలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కడెం లతా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు బాషబోయిన రమేష్, నాయకులు కడెం సాయిలు, పంజాల ఆంజనేయులుగౌడ్, దేశం ముత్యాలు, భువనగిరి స్వామి, బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జీలు కో-ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు తదితరులున్నారు.

## గ్రామపంచాయతీలో నిధులు లేక భిక్షాటన చేసిన సర్పంచ్

ఆలేరు, మార్చి 6, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలో శర్బనాపురం గ్రామంలో, నీటి ఎద్దడి తీవ్రంగా ఉండడంతో గ్రామపంచాయితీ నిధులు లేకపోవడంతో గ్రామ సర్పంచ్ సిరిగిరి అనిత విద్యాసాగర్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో వ్యాపార సముదాయాల వద్ద తిరుగుతూ సోమవారం రోజున భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని గ్రామ పంచాయితీలో నిధులు లేకపోవడంతో ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందలేదని ఎమ్మెల్యే కూడా స్పందించలేదని వాపోయారు. అనంతరం జడ్పీటీసీ చైర్మన్ కూడా గ్రామ సమస్యలకు విన్నవించామని అక్కడ కూడా నిధులు లేవు అని చెప్పడంతో మా ఊరికి నీరు అందించేది ఏకైక మార్గం భిక్షాటన అని ఈ విధంగా వచ్చిన డబ్బులతో మోటర్ బాగు చేసి ఉపయోగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గద్దమీద నరేష్, కారం రమేష్, సైదాపురం సురేష్, బోడ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరక్ష హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సీపీఆర్ మీద అవగాహన

ఖమ్మం కార్పొరేషన్, మార్చి 6, ప్రభాతవార్త :



స్థానిక గుట్టల బజార్ నందు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో పాఠశాల సోమవారం విద్యార్థులకు శ్రీ రక్ష హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో సీపీఆర్ చేసే విధానంపై అవగాహన నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితుల్లో హఠాత్తుగా గుండెనొప్పి వచ్చి వయస్సుతో సంబంధం లేకుండా కుప్ప కూలిపోతున్నారు. అటువంటి సమయంలో అంబులెన్స్ వచ్చే లోపు ఏమి చేయాలనే అవగాహన ఎంతో ముఖ్యం కాబట్టి పాఠశాల విద్యార్థులకు, పాఠశాల సిబ్బందికి అవగాహన కల్పించినట్టు రక్ష ఆస్పత్రి ఎండీ ప్రముఖ వైద్యులు డా॥ గోంగూర వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్య సంతోష్ గౌతం మాట్లాడుతూ..... మానస, సిస్టర్ వనజ సీపీఆర్ గురించి, బీఎల్ఎస్, బెసిక్ లైఫ్ సపోర్ట్ గురించి చాలా చక్కగా పిల్లలకు, టీచర్స్‌కి వివరించి వాళ్ళతో కూడా ప్రదర్శింప చేశారు. శ్రీరక్ష హాస్పిటల్స్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి ఎన్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానాచార్య సంతోషగౌతం, పాఠశాల అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గొంగిడి సమక్షంలో భారీ చేరికలు

## -కార్యకర్తల్లో జోష్ నింపిన బిఆర్ఎస్ నేతలు



*గుండాల, ప్రభాతవార్త :*

స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి సమక్షంలో గుండాల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపీ నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి భారీ సంఖ్యలో బిఆర్ఎస్‌లో చేరారు. అంతకు చెందిన గెస్ట్ హౌస్ నుండి సమావేశ ప్రాంగణం నుండి భారీ ఎత్తున గులాబీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించి బిఆర్ఎస్ శ్రేణులకు నాయకులు జోష్ నింపారు. గతంలో ఏ పార్టీ నిర్వహించని తరహాలో బిఆర్ఎస్ నేతలు ప్రత్యేక దృష్టి సారించి మండల కేంద్రంలో గులాబీ మయం తోరణాలతో నింపారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు నూతన ఉత్తేజం నింపినట్లు అయ్యింది. ఈ సందర్భంగా పెద్దబడిశాల గ్రామం నుండి మాజీ ఎంపీపీ నత్తి లక్ష్మయ్య, నత్తి లచ్చయ్య, మక్కెం సోమయ్య, ఎం.డి.ఖాజా, ఎర్రబెల్లి ముత్తయ్య, అల్ల యాదగిరి, గడ్డం యాదగిరి, గోలి సుధాకర్‌తో పాటు మరో 50 మంది బండకొత్తపెళ్లి గ్రామం నుండి మాజీ సర్పంచ్ బొబ్బిలి సోమిరెడ్డి, ఉపసర్పంచ్ పొరపెళ్లి లక్ష్మయ్య, నాయకులు బండా గిరిదరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా జిల్లా కార్యదర్శి వర్షాపురం చంద్రుతో పాటు మరికొంతమంది అనంతరం గ్రామంలో ఎం.డీ అన్వర్, ఇంద్రాల సునీల్, చెరుపల్లి నవీ, మరికొంతమంది ఆయా పార్టీలకు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. అలాగే వంగాల, సీతారాంపురం, మాసంపెల్లి వెల్మజాల గ్రామం నుండి కొంతమంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్యగౌడ్, తెలంగాణ గొర్రెల, మేకల పెంపకం దారుల రాష్ట్ర చైర్మన్ తుడిమెట్ల బాలరాజుయాదవ్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరాటేలో ప్రతిభ కనబరిచిన కస్తూరిబా విద్యార్థినీలు

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా ఎం ఆత్మకూరులో నిర్వహించిన షోటే ఖాన్ కరాటే పోటీలో అడ్డగూడూరు మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలకు చెందిన 54 మంది విద్యార్థినీలు ఉత్తమ ప్రతిభ కనబరిచి 54 మెడల్స్, మెమొంటోలు అందుకున్నారు. ఆత్మకూరు(ఎం)లోని జేపిఎస్ గార్డెన్‌లో విక్టరీ షోటే ఖాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్ 2023 కరాటే పోటీల్లో అడ్డగూడూరు కేజీబివి విద్యార్థులు మొదటి స్థానంలో నిలవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేసారు. 13 మంది గోల్డ్ మెడల్స్, 17 మంది సిల్వర్ మెడల్స్, 24 మంది బ్రాంజ్ మెడల్స్ సాధించారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను పాఠశాల ఎస్ఓ జే.సరిత అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం

*వలిగొండ, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని గోకారం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు వివిధ వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. కలెక్టర్‌గా వీరమల్ల యశ్విత, డీఈవోగా ఇక్కుర్తి వైష్ణవి, ఎంఈవోగా శారాజు ప్రసాద్, ఎంపీడీవోగా ఎర్ర ఉదయ్, ప్రధానోపాధ్యాయులుగా మారగోని కౌశిక్, విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.మెడి యాదయ్య, ఎస్ఎంసీ చైర్మన్ మారగోని లింగస్వామి, ఉపాధ్యాయులు టి.భిక్షపతి, కే.రవీందర్, కే.రమేష్, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని దుప్పట్లు జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా అవతార మెత్తి విధులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌గా రామకృష్ణ, అడిషనల్ కలెక్టర్‌గా వైష్ణవి,



విద్యాశాఖ మంత్రిగా మైత్రి, ఎమ్మెల్యేగా చిల్లర యశ్వంత్, ఎంపీగా యాకూబ్, ఎంఈవోగా సి.హెచ్.శివానిలు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే.నరశ మాట్లాడుతూ .. విద్యార్థులు ఇలాంటి పాత్రల్లో నటించడంతో జీవితంలో కూడా ఈ లాంటి పదవులు అదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తంరెడ్డి, మంజుల, రాధ, కిషన్, జీ.శ్రీనివాస్, లింగస్వామి, సత్యవతి, సమీన తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకార్మిక ముదిరాజ్ సంఘం నూతన కమిటీ ఎన్నిక

*వలిగొండ, ప్రభాతవార్త :*



మండలంలో గోకారం గ్రామంలో మత్స్యకార్మిక ముదిరాజ్ సంఘం నూతన కమిటీని సోమవారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నూతి చలపతి, ఉపాధ్యక్షుడిగా కట్ట ధానయ్య, ప్రధాన కార్యదర్శిగా నూకల లింగస్వామి, కోశాధికారిగా నూకల పాండులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ళకు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

*వలిగొండ, ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగం భీమలింగం కాలువ నుండి వెల్వెర్తి వరకు 22 కిలోమీటర్ల వరకు కాలువలో ఉన్న గుర్రపు డెక్క కంపచెట్ల ఉండడం వలన క్రింది ప్రాంత రైతులకు సాగునీరు అందక ఇబ్బంది పడుతున్న రైతంగానికి ఎమ్మెల్యేపైల శేఖర్‌రెడ్డి సొంత డబ్బులతో రెండు హిటాచిలను ఏర్పాటు చేసి 22 కిలో మీటర్ల దూరం పొడవున కాలువను పూర్తిచేశారు. ఎలివేర్తి చెరువు నిండి అలుగు పోస్తున్న సందర్భంగా సోమవారం రైతులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసల అన్నమేరి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కల్యూరి రాములు, సర్పంచులు సోలిపురం సాగర్‌రెడ్డి, ఉప్పల రెడ్డి, మద్దెల మంజుల, ఎంపీటీసీ సామ రామిరెడ్డి, గుడి చైర్మన్ ఉప్పలయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు చెవ్వ వెంకటేశం, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమం కోసం పెద్దపీట వేసిన ప్రభుత్వం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



మహిళల సంక్షేమం కోసం రాష్ట్రంలోని తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తుర్కపల్లి ఎంపీపీ భూక్య సుశీల రవీందర్‌నాయక్ అన్నారు. సోమవారం అంతర్జాతీయ మహిళల దినోత్సవ సందర్భంగా దత్తాయపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. అన్ని రంగాలలో మహిళలు రాణించడానికి తెలంగాణ ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రపతి నుండి కింది కింది స్థాయి వరకు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు. పాఠశాలలని ఉపాధ్యాయులు, గ్రామంలోని మహిళలకు ఆటల పోటీలు, విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నుకూచి రామ్మోహన్ శర్మ, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సిడిపిఓ చంద్రకళ, ఎంపీడీఓ మానే ఉమాదేవి, అంగన్వాడీ సూపర్వైజర్ విజయరాణి, ఎం.రాణి, కె.భాగ్యలక్ష్మి, పి.సంపత్, కుమారి, టి.మంజుల, జె.రామదేవి, జి.స్వప్న, వై.వరలక్ష్మి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త :*

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్



కోరారు. సోమవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కంటి సమస్యలు ఉన్నవారు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమావత్, మంజుల మహేందర్ నాయక్, ఉపసర్పంచ్, కంటి వెలుగు ప్రోగ్రాం డాక్టర్ వాత్సవ్ రెడ్డి, సూపర్వైజర్ జోషికుమారి, ఏఎన్ఎం సంధ్య, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF HON'BLE 1st ADDI SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI COURT COMPLEX, AT MALKAJGIRI**

**O.S.No.1764 OF 2017**

BETWEEN:
Indian Overseas Bank
ECIL X Road Branch, Kamalanagar
Hyderabad. ...PLAINTIFF
AND
M/s.Sree S.R.Motors and 3 Others ...DEFENDANTS

To,
1. M/s.Sree S.R.Motors, Plot No.5, West Gandhi Nagar, Nagarm Post, Hyderabad, Telangna-500 083, represented by its Managing Partner Mr.Chedipaka Shivakumar
2.Sri Chedipaka Shivakumar, Age: 27 years, Occ: Business, R/o. H.No.6-1-113/22, Vikram Colony, 45, Mahabubabad (Urban), Warangal 534302, Telangana State
3. Sri Pasunuru Srikantbabu, S/o. P.Sreeramulu, Aged about: 46 years, Occ: Business, R/o. Plot No.130, R.No.03, Telephone City, Rmakrishnapuram, Hyderabad-500 056, Telangana Sate.
4. Sri Panugotu Ramesh, S/o. P.Krishna, Aged about: 26 years, OctBusiness, R/o. 4-22, Jalalpur Village, Yavapur Thanda, Bommalaramaram Mandal, Nalgonda-508126, Telangana state. ...DEFENDANTS

Whereas the Plaintiff above named has filed the above O.S.No. 1764 of 2017 for Recovery of Money and the matter stands posted on 28/03/2023 for your appearance

You all Concerned are hereby required to appear in this court in person or by a pleader on 28/03/2023 at 10.30.a.m. failing which the matter would be deeded in your absence in accordance with law.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s. M.V.S. PRASAD, K.SUBBA RAO
ADVOCATES FOR PLAINTIFF
Plot No.135/5, Street No.5, M.J.Colony, Gayatri Nagar, Moula Ali, Hyderabad-500 040


# ఎల్వోసీ చెక్ అందజేత

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్‌రెడ్డికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఎల్వోసీ చెక్కును సోమవారం స్థానిక సర్పంచ్ తుమ్మల వెంకటరెడ్డి బాధితుడికి అందించారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ వట్టిపల్లి సిద్దులు, కస్తూరి సత్తయ్య, రాగిరి మల్లయ్య, ఏనుగు మధుసూదన్‌రెడ్డి, కొలను రవిందర్‌రెడ్డి, ధనుంజయ, కార్యదర్శి జలందర్, తదితరులు పాల్గొన్నారు.



## పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కేసీఆర్: డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి, మార్చి 6, ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల జీవితాల్లో వెలుగు రేఖలు నింపుతున్నారని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తుంగతుర్తి సామాజిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణగౌడ్‌తో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కంటి జబ్బులతో బాధపడుతున్న వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మరో బృహత్తర పథకం ఇది అని పేర్కొన్నారు.

## కంటి వెలుగుతో పేద ప్రజలలో నూతన వెలుగులు


నూతనకల్, మార్చి 6, ప్రభాతవార్త:



కంటి వెలుగు కార్యక్రమంతో పేద ప్రజలలో నూతన వెలుగులు నిండుతాయని ఎంపీడీఓ ఇందిరా సర్పంచ్ నరసింహారావు సోమవారం మండల పరిధిలోని టీక్యా తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంబించి మాట్లాడారు. కంటి వెలుగు శిబిరాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని వారన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాదికారి కీసర ఆశ్రీత, తారమ్మ, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ బాలికకు చెక్కు అందజేత

పెన్‌పహాడ్, మార్చి 6, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో రామాలయం సన్నిదిలో అనాధ బాలిక అంతేన పూజకు గ్రామానికి చెందిన బైరెడ్డి విజయమ్మ నాగార్జున్‌రెడ్డి దంపతుల చేతుల మీదుగా వారి కుమారుడు బైరెడ్డి వివేక్ రెడ్డి, కూతురు బైరెడ్డి సుష్మారెడ్డి సహాయ సహకారంతో సోమవారం రూ.40 వేల రూపాయల చెక్కు అందించడం జరిగింది. ఈ సహకారంతో అంతేన పూజ చదువులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు కోరారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

పెన్‌పహాడ్, మార్చి 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో అధికారులుగా విద్యార్థులు వేశాదారణ గావించారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించారు.



# ఆలయానికి అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె, మార్చి 6, ప్రభాతవార్త:

ఆలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ, శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మోతె మండలం తుమ్మగూడెం గ్రామంలోని ఎలమంచమ్మ జాతరకు ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మోతె మండల కేంద్రంలోని తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలకు దానధర్మాలు చేయడం మహాభాగ్యం అన్నారు. ఆలయాలు సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలన్నారు. సమాజంలో మానవ సంబంధాలు నైతిక విలువలు ఆలయాల పరిరక్షణతోనే పెంపొందుతాయి అన్నారు. దేవాలయ నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి కావాలని ఆయన ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి కోరికలు నెరవేరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ



లింగారెడ్డి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మిక్కిలినేని సతీష్, రామకోటి, జాన్‌పాషా, మేకల గురుకృష్ణ, దారమళ్ల వెంకన్న, సర్పంచ్ నర్సిరెడ్డి, సర్వారం ఎంపీటీసీ మేకల ఉపేంద్ర శ్రీనివాస్, నాయకులు జిల్లెపల్లి ముత్తయ్య, వెంకటేశ్వర్లు, దేవుల, మధుసుధన్‌రెడ్డి, నరేష్, బీఆర్ఎస్ నాయకులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే గ్రామాల అభివృద్ధి

తుంగతుర్తి, మార్చి 6, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు స్థానిక సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో స్థానిక సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్‌తో కలిసి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రబుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమాలతో గ్రామాల స్వరూపం పూర్తిగా మారిపోయిందని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ప్రభుత్వ సహకారంతో గ్రామీణ ప్రాంతాలను అన్ని రకాలుగా అభివృద్ధి



చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండగాని వీరస్వామి, ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ప్రధాన కార్యదర్శి కటకం వెంకటేశ్వర్లు, కార్యదర్శి శ్రీదర్, బీఆర్ఎస్ నాయకులు కొండగడుపుల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మిలియన్ మార్చ్ స్పూర్తితో తెలంగాణను కాపాడుకుందాం: యాకుబ్‌రెడ్డి

ఆత్మకూర్ఎస్, మార్చి 6, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజల ఐక్యతకు మైలు రాయిగా నిలిచిన మిలియన్ మార్చ్ స్పూర్తితో కేసీఆర్ ద్రోహపూరిత, అవినీతి నియంతృత్వ పాలనపై మరోపోరాటం చేసి తెలంగాణను కాపాడుకుందాం అని తెలంగాణ జనసమితి యూత్ మండల అద్యక్షులు యాకూబ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మార్చ్ 10న హైదరాబాద్‌లో తెలంగాణ జనసమితి నిర్వహించే తెలంగాణ బచావో సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ఆత్మకూర్ మండల కేంద్రంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజలు వంచిస్తున్నాడని అమరుల త్యాగాలను ఉద్యమ ఆకాంక్షలను మరిచి అక్రమ సంపాదన, ఆదిపత్య రాజకీయాల కొరకు తెలంగాణ ప్రాంత ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్‌గౌడ్, వెంకన్న, బంటు అజయ్, మధు, జానీ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న బీజేపీ ప్రభుత్వం

తుంగతుర్తి, మార్చి 6, ప్రభాతవార్త:




కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తు ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని దాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వీఎన్ భవనంలో తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించి ఆయన మాట్లాడారు. అంతకు ముందు ఆ పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు ఒరుగంటి అంతయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్‌రెడ్డి, కల్లేపల్లి బాస్కర్, ఉప్పలయ్య, వచ్చే శ్రీనివాస్, నాయకులు పల్లా సుదర్శన్, కడెం లింగయ్య, ముత్తయ్య, ఎల్లయ్య, సోమయ్య, అచయ్, యాదగిరి, లక్ష్మి పాల్గొన్నారు.

## రైతులకు నీటి ఎద్దడి రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

మోతె, మార్చి 6, ప్రభాతవార్త:

రైతులకు నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మోతె మండల పరిషత్ కార్యాలయంలో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మోతె మండలంలో ఆయకట్టు కింద ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయకట్టులో ఏ గ్రామాలకు నీరు అందడం లేదో పరిశీలించి నీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అనంతరం ఆయా గ్రామాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మామిళ్లగూడెం గ్రామంలో 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేశారు. ఈ సమావేశంలో ఎస్సారెస్సీ రమేష్, ఏఈ లింగయ్య, ఎమ్మార్వో యాదగిరి, ఎంపీడీఓ వెంకటాచారి, టీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత వైభవంగా లింగమంతులస్వామి నెలవారం

హుజూర్‌నగర్ మార్చి 6 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలం అమరవరం గ్రామంలో గతనెల ఫిబ్రవరి 5, 6, 7 తేదీలలో అత్యంత వైభవంగా జరిగి న లింగమంతులస్వామి జాతరను పురస్కరించుకొని జాతర జరిగిన రోజు నుండి నెలలోపు చివరి సోమవారం నెల వారంలా చేయడం గతం నుండి వస్తున్నటువంటి సాంప్రదాయం. అందులో భాగంగా ఈరోజు అమర వరం గ్రామంలో లింగమంతుల గుట్టపై జరిగే నెలవారానికి యాదవ సోదరులు తమ సాంప్రదాయ పద్ధతిలో బేర్లు వాయిస్తూ ఉండగా మహిళలు బోనాలు ఎత్తుకొని శివసత్తుల పూనకాలతో అత్యంత భక్తి పారవశ్యంగా గుట్టమీదకు బయలు దే రారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు పాల్గొని బోనం ఎత్తుకొని లింగమంతుల స్వామికి గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యం సమర్పించి తాను మొక్కుకున్న మొ క్కును తీర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా



డుతూ అమరవరం లింగమంతులస్వామి మహిమ గలిగిన దేవుడన్నారు. దేవాలయ అభివృద్ధికి గతంలో రూ.30లక్షలు వెచ్చించి ఆలయ పరిసర ప్రాంతాలను అభివృ ద్ధి చేయడం జరిగిందని గుర్తుచేశారు. ప్రస్తుతం గుట్ట మీదకు వచ్చిన భక్తులకు నీటి వసతి కల్పించడంతోపాటు ఆలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేయుటకు మరో రూ.25లక్షలు మంజూరు చేయించడం జరిగిందని తెలియజేశారు. లింగమంతులస్వామి గుట్టను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి జిల్లాలో గొప్ప జాతరగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, ఉప సర్పంచ్ దూబ బాల సైదులు, పిఏసిఎస్ చైర్మన్ అన్నెం శౌరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు సాముల మట్టారెడ్డి, ఉస్తేల లింగారెడ్డి, వరలక్ష్మి, లింగారెడ్డి, కవిత, నాగరాజు, ధనమ్మ, పిచ్చిబాబు, సుగుణ, నరేష్, వుస్తెల చిన గురవారెడ్డి, లింగమంతులస్వామి గుట్ట చైర్మన్ అమరబోయిన మట్టయ్య, వైస్ చైర్మన్ మద్దుల లింగరాజు,దేవస్థాన కమిటి సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు కృష్ణ, కోటిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంజిరెడ్డి, సుధీర్‌రెడ్డి, రవీందరడ్డి, సతీష్,రాజు, ఉపేందర్‌రెడ్డి, సైదులు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ ..

## - ఉత్సాహంగా స్వపరిపాలన దినోత్సవం

అడవిదేవులపల్లి మార్చి 6 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, అనధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఒకరోజు ప్రధానోపాధ్యాయురాలిగా పసుపులేటి స్పందన, విద్యాశాఖమంత్రిగా ఆర్.ప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా డి.సంతోష్, ఆర్‌జెడిగా గగనశ్రీ, కలెక్టర్‌గా మహిమ నిరీక్షణ, జాయింట్ కలెక్టర్‌గా మహేష్‌బాబు, డిఈవోగా రంగా, ఎంఆర్‌వోగా కావ్య, ఆర్‌డివోగా మహేశ్వరి, డిప్యూటి డివోగా ముని, ఎంఈవోగా త్రిశ వ్యవహరించారు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుగా, వ్యాయామ ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించిన విద్యార్థులు ప్రతిభవంతంగా బోధించి అందరినీ ఆకట్టుకున్నారు. ఉన్నతాధికారుల పాత్రలను పోషించిన విద్యార్థులు ఆ పాత్రలకు హుందాగా అధికారాన్ని అవగాహన చేసుకొని వాటిని చక్కగా పోషించి అబ్బురపరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల



ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఎండి.అబ్బాస్అలీబహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ వారి కలలను సాకారం చే సుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్రీనివాస్, కవిత, నీలిమ, అంకిరెడ్డి, ప్రవీణ, సురేష్‌కుమార్, మునీశ్వరి, శోభ, పార్వతి, వాజిద్ అలీ, చంద్రకళ, శేఖర్‌రెడ్డి, సోమలింగం, సహదేవ, హిమబిందు, లలిత, హుస్సేన్, సైదా, సురేఖ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనా న్నరు.

# మత్స్యకారులకు నూతన సభ్యత్వాలు ఇవ్వాలి

గరిడేపల్లి మార్చి 6 ప్రభాతవార్త



గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామపంచాయితీ పరిధిలోగల మత్స్యకారులకు నూతన సభ్యత్వం కల్పించాలని సోమవారం కోరారు. పొనుగోడు ఊరచెరువు సుమారు 200 ఎకరాల విస్తీర్ణం విస్తరించి ఉందని, ఈ చెరువులో దూదేకులు, ముదిరాజ్ కులస్థులు పూర్వం నుండి చేపలు పట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఇప్పటి వరకు 50మంది మత్స్యకారులకు మాత్రమే సభ్యత్వం ఉందని, చెరువు విస్తీర్ణం ప్రకారం 200 మంది మత స్యకారులకుప్రభుత వ్ం సభ్యత్వం కల్పించే అవకాశం ఉన్నందున పూర్వం నుండి చేపలు పట్టి జీవనం కొనసాగిస్తున్న మత్స్యకారులకు, దూదేకుల కులస్థుల వారసులకు సభ్యత్వం కల్పించాలని, ఈ విషయాన్ని హుజూర్‌నగర్ శాసన సభ్యుడు శానంపూడి సైదిరెడ్డి, రాష్ట్ర మత స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ దృష్టికి తీసుకువెళతానన్నారు.

# గుంతలమయంగా రహదారి

నేరేడుచర్లరూరల్ మార్చి 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్న నుండి పత్తేపురం వెళ్లు రహదారి గుంతలమయంగా మారి ప్రయాణీకులకు, రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతునా న్నయని రైతులు ఆరోపిస్తున్నారు. ఇది గమనించిన సిపిఎం పార్టీ 60ట్రిప్పుల మట్టిపోసి గుంతలను పూడ్చి డోజర్‌తో సమతలంగా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరవాణి శ్రీరామ్మూర్తి, సిపిఎం,కాంగ్రెస్ పార్టీల నాయకులు బాబూరావు, అల్వాల శ్రీధర్. జిడిమెట్ల రవి, ఎల్లబోయిన వెంకటి, వాడపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నేరేడుచర్లరూరల్ మార్చి 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల పరిధిలోని దిర్శించర్ల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు నారాయణవిద్యాసంస్థల ప్రతినిధి దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధా ్యయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విదా ్యర్థుల పట్ల నారాయణ విదా ్యసంస్థలు ఉదారతను చాటుకోవడం అభినందనీయమన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్టడీ మెటీరియల్ బోధిస్తామన్నారు. ఈ కార ్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, యాదగిరి, సబియా, గుండు శ్రీనివాస్, వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహా సిమెంట్‌కు మూడు ఉత్తమ అవార్డులు

మేళ్ళచెరువు మార్చి 6 ప్రభాతవార్త

స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ వారికి సోమవారం హైద్రాబాద్‌లో ఇండియన్ బూ ్యరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ సదస్సులో



మై హోం మహాసిమెంట్‌కు వివిధ విభాగాలలో మూడు ఉత్తమ అవార్డులు లభించాయి. ఇట్టి అవార్డులను ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఛీఫ్ కంట్రోలర్ టిఎం.శర్మ చేతుల మీదుగా పరిశ్రమ అధికారులు శ్రీనివాసరావు, అప్పలరాజులకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ అధికారులు, పరి శ్రమ అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకర భవనంపై ఫిర్యాదు

నేరేడుచర్లటౌన్ మార్చి 6 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని ప్రధాన కూడలి వద్ద జాన్‌పాడ్‌రోడ్డు మూలమలుపులో



ప్రమాదకరంగా ఉన్న భవనాన్ని పరిశీలించి ప్రమాదాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్తలు ఎర్రంశెట్టి జానయ ్య, చిట్టిప్రోలు ఉపేందర్‌లు సోమవారం గ్రీవెన్స్‌లో తహసిల్దార్‌కు వి.సరితకు వినతిపత్రాన్ని అందజేశారు. మున్సిపాల్టీ పరిధిలో రహదారుల విస్తరణలో భాగంగా మా దుకాణాలు కొంతభాగం కూల్చివేసుకోగా మిగిలిన దానిని సైతం కూలగొట్టి మి గిలిన స్థలంలోనే నూతన నిర్మాణాలు చేయాలనుకున్నాం కానీ పక ్కనే ఈగా నాగేశ్వరరావు భవనం పిల్లర్ లేకుండా నిర్మాణం చేశారని దీంతో అది ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని, తాము నూతన నిర్మాణం చే ద్దామన్నా భయంగా ఉందని, ఇట్టి విషయాన్ని ఈగా నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లిన అమెరికా వెళ్లిపోయాడని, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కాబట్టి ప్రమాదం జరగక ముందే నిపుణుల చేత పరిశీలించి తగు చర్య తీసుకోవా లని తహసిల్దార్‌కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మితిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం

మేళ్ళచెరువు మార్చి 6 ప్రభాతవార్త

స్థానిక శ్రీలక్ష్మితిరుపతమ్మ గోపయ్యస్వామివార్ల ఆలయ కళా ్యణ మండపంలో సోమవారం అమ్మవారి కళ్యాణ మహో త్స వ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పుట్టింటి పసుపు కుంకుమలు, అమ్మవారికి మేళతాళముల తో, భజన కోలాటములతో ఊరేగింపు చేస్తూ అమ్మవారికి సమర్పించారు. తొలుత గణపతి ఆరాధన, సమస్త దేవీ దేవతలకు ఆహ్వాన ఉత్స వం, ఎదుర్కోళ్ల ఉత్స వ ం, గణపతి హోమములు, శాంతిహోమములు, జిలకర బెల్లం, మాంగల్యధారణ, తలం బ్రాలు, పట్టువస్త్రాల సమర్పణ, మంగళ నీరాజములు, హారతులు, భజనలు, గుడిసేవలు, పల్లకీసేవలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా సాగాయి. హుజూర్ నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డికి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి సత్కరించారు. చౌదరి బ్రదర్స్ ఆధ్వర్యంలో వేలాదిమంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మాలలో యాతవాకిళ్ల భాను కిరణ్‌శర్మ, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణు వర్ధనశర్మ, శివ ధ నుంజయశర్మ, పదిలోజు గోవిందాచారి, ఆలయ చైర్మన్ బత్తుల వెంకటస్వామి, వెంకటరమణ, బుడ్డి వెంకటేశ్వర రావు రజని, చినపంగు పెదనాగులు, బత్తుల పెదసాంబయ్య, చినసాంబయ్య, వెంకట స్వామి, నాగసాంబయ ్య, శి వ, శివనాగరాజుతోపాటు ఆలయ కమిటి సభ్యులు, జాతర కమిటి సభ్యులు, గ్రామపెద్దలు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

నేరేడుచర్లటౌన్ మార్చి 6 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్స వం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా, రాజకీయ నాయకులుగాప్రదర్శించిన వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఒకరోజు ఉపా ధ్యాయులుగా తరగతులలో పాఠ్యాంశాలు బోధించారు. ఈ కార ్య క్రమాలలో జిల్లా పరిషత్ ఉన న్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రదానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, రమేష్, విద్యాకమిటి చైర్మన్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, విజయ, భూదేవి, సిబ్బంది శ్రీను, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మొదటి కేబినెట్ సమావేశం

కోదాడ రూరల్, మార్చి 6 (ప్రభాతవార్త)

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి 104ఎ జిల్లా మొదటి కేబినెట్ సమావేశం స్థానిక ఆర్ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో విజయవంతంగా నిర్వహించబడింది. వాసవి క్లబ్ ఇంటరే ్నషనల్ కార్యదర్శి ఇరుకుళ్ల రామకృష్ణ, మాజీ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు అయితా రాములు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా 56 వాసవి క్లబ్‌ల పరిధిలో చేసిన సేవా కార్యక్రమాలను వివరించారు. ఇంటర్నేషనల్, భాద్యులు మాట్లాడుతూ ప్రతి సభ్యుడు సేవా తత్పరతతో సామాజిక సేవే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సమాజంలో వాసవి క్లబ్‌లకు గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేయాలన్నారు. వాసవి క్లబ్ అందించే పలు సేవా కార్యక్రమాలను వారు వివరించారు. సేవా కార్యక్రమాలు నిర్వహించిన క్లబ్‌లకు అవార్డులను బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జోన్ ఛైర్మన్లు, డిస్ట్రిక్ట్ ఛైర్మన్లు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు వాసవి వనిత క్లబ్, కోదాడ వాసవి యూత్ క్లబ్, కోదాడ వాసవి వనితా, హుజూర్‌నగర్ క్లబ్‌లు ప్రమాణ




స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాయి. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వి 104ఏ గవర్నర్ వంగవేటి గురుమూర్తి శ్రీ లక్ష్మీ దంపతులు ముఖ్య అతిధులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో వాసవి ఇంటర్నేషనల్ భాద్యులు గజ్జల రామకృష్ణ, రావర్ల కమలాకర్, కోటగిరి రామకృష్ణ, ఎల్‌వి కుమార్, బండారు వెంకటేశ్వర్లు, వంగవీటి లోకేష్, జగిని ప్రసాద్, రాచకొండ విజయలక్ష్మి, వివిధ క్లబ్‌ల భాద్యులు, సభ్యులు పాల్గొన్నారు.


## కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో దయాలసిస్ సౌకర్యం

కోదాడ టౌన్, మార్చి 6 (ప్రభాతవార్త)

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ రోగుల సౌకర్యార్థం దయాలసిస్ యూనిట్ అందుబాటులోకి రానున్నదని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నెమ్మాది రజిని తెలిపారు. ఆమె మాట్లాడుతూ మార్చి 8న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ఇట్టి సేవలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు కిడ్నీలు దెబ్బతిన్న వారు, కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు సూర్యాపేట, ఖమ్మం సుదూర ప్రాంతాలకు వెళ్లి దయాలసిస్ చేసుకునే వారని, ఇప్పుడు కోదాడలో ప్రారంభం కాబోతున్న కిడ్నీ దయాలసిస్ యూనిట్‌తో కోదాడ పరిసర ప్రాంత ప్రజలకు సేవలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల సహకారంతో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బొల్లం మల్లయ్యయాదవ్, ప్రజాప్రతినిధుల సహకారంతో ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేసేందుకు తమ వంతుగా ప్రయత్నం చేస్తామన్నారు. దీంతో పాటుగా రోగుల సహాయకుల సౌకర్యార్థం నిర్మించిన విశ్రాంతి గది కూడా అందుబాటులోకి రానుందని తెలిపారు. ఆమె వెంట డాక్టర్లు సైదులు, విజయ్, సురేష్, నారాయణ, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి, మార్చి 6 (ప్రభాతవార్త)



కంటి వెలుగు శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి చుందూరు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాలవరం తండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామాల్లోని 18 సంవత్సరాలు నిండిన వారంతా సద్వినియోగం చేసుకుని సంపూర్ణ అంధత్వ రహిత తెలంగాణగా తీర్చిదిద్దాలన్నారు. కంటి చూపు సమస్యలు ఉన్న వారు శిబిరాల్లో పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి ఉచితంగా మందులతో పాటు కళ్లద్దాలను కూడా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్యా లలిత శ్రీనుబాబు, ఎంపిటిసి మట్టపల్లి సంధ్య సైదులు, కార్యదర్శి కుక్కడపు శ్రీకాంత్, ఎంపీవో జగదీష్, వైద్యులు మధు, ఉప్పలయ్య, అచ్యుత్‌నాయక్, ఎఎన్ఎంలు శ్రీదేవి, పద్మావతి, ఆశా వర్కర్లు ఉష, సైదమ్మ, సుజాత, యశోద, సుజాత, అంగన్‌వాడీ టీచర్ విజయ, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## దోమల నివారణ మందుల పిచికారీ

నడిగూడెం, మార్చి 6 (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన నడిగూడెంలో దోమల బెడద తీవ్రమవడంతో సోమవారం దోమల నివారణ మందులను పిచికారీ చేశారు. సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామ వీధుల్లో దోమల నివారణ మందులు స్ప్రే చేశారు. రోజు రోజుకు దోమల బెడద తీవ్రమవడంతో దోమకాటుకు ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. దోమలు సాయంత్రం అవగానే వీధుల్లో, ఇళ్లల్లో గుంపులు గుంపులుగా వాలుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సర్పంచ్‌లు దోమల నివారణ చర్యలు తీసుకుంటున్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లు పంపిణీ

కోదాడ రూరల్, మార్చి 6 (ప్రభాతవార్త)



వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని గర్భిణీలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతల సహకారంతో వాసవి క్లబ్ ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్ బాబు, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె శ్రీధర్, జోన్ ఛైర్మన్ చల్లా లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షుడు గుడుగుంట్ల సాయి, కపుల్స్ క్లబ్ జోన్ ఛైర్మన్ బండారు శ్రీనివాసరావు, శ్రీరంగం లక్ష్మణ్, డాక్టర్ కొత్తపల్లి సురేష్, డాక్టర్ రజిని పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

నడిగూడెం, మార్చి 6 (ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారం మోపినందున వెంటనే తగ్గించాలని మండల టిడిపి నాయకులు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో విపరీతంగా గ్యాస్ ధరలు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. గ్రామాల్లో ప్రజలు గ్యాస్ కొనుగోలు చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. చివరకు కట్టెల పొయ్యిలు తిరిగి పెట్టుకోవాల్సిన పరిస్థితులను కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రజలపై మోపిన భారాన్ని గుర్తించి పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## వస్త్రదానం అభినందనీయం

మునగాల, మార్చి 6 (ప్రభాతవార్త)




మండల పరిధిలోని రేపాల శ్రీ లక్ష్మీనర్సింహస్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో రేపాల, సీతానగరం, విజయరాఘవపురం గ్రామాలకు చెందిన 200 మంది వితంతువులు, వృద్దులు, వికలాంగులకు సోమవారం ఉచిత వస్త్రదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ వస్త్రదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలు, కళ్యాణ మహోత్సవాల సందర్భంగా ఉచిత వస్త్రదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దాతలు ఖానాపురం సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కోదండరామాపురం సర్పంచ్ దేవరకొండ రమేష్, డాక్టర్ గుంటి పిచ్చయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మండల నాయకులు సుంకర అజయ్‌కుమార్, ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, ఎలకా వెంకటరెడ్డి, తుమ్మలపల్లి భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోళీ వేడుకలు

నడిగూడెం, మార్చి 6 (ప్రభాతవార్త)



స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో ముందస్తుగా సోమవారం విద్యార్థులు హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగులను చల్లుకుని హోళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సులోచన హోళీ పండుగ ప్రాధాన్యత తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆనందోత్సాహాలతో ఈ పండుగను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలు

మునగాల, మార్చి 6 (ప్రభాతవార్త)



జిల్లా గ్రంధాలయాల సంస్థ ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయంలో ఘనంగా నిర్వహించారు. గ్రంధాలయ ఛైర్మన్ నల్లపాటి నాగరాజు కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయ సంస్థను ప్రగతిపథంలో నడిపించుటకు ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. గ్రంధాలయాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ప్రభుత్వం గ్రంధాలయాల్లో విద్యార్థులకు కావాల్సిన స్టడీ మెటీరియల్స్, ఫర్నిచర్ అందుబాటులో ఉంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిణి దేవబత్తిని లలితాదేవి, సిబ్బంది శ్రీను, రీడర్స్ ఫోరం అధ్యక్షుడు అంజయ్యగౌడ్, కమిటీ సభ్యులు, పాఠకులు గోపాల్‌రెడ్డి, పవన్, రవి, మల్లికార్జున్, మోహన్, సతీష్, రమేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణోత్సవ వేడుకలకు ముస్తాబైన ఆలయం

నడిగూడెం, మార్చి 6 (ప్రభాతవార్త)

మండలంలోని రామాపురం గ్రామ సమీపాన గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో నేడు కళ్యాణ ఉత్సవాలను నిర్వ హించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిగావించారు. నడిగూడెం, కృష్ణానగర్, రామాపురం, బరాఖత్‌గూడెం, ముకుందాపురం గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారు. కళ్యాణోత్సవ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిగావించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు హనుమారెడ్డి, ఎల్లేశ్వరరావు, గోవర్ధన్, అప్పారావు తెలిపారు. అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో కళ్యాణోత్సవంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ గ్రామశాఖ పూర్వ కమిటీని రద్దు చేసి 14 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా దొంతరబోయిన శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా దోర్నాల వంశీ, ప్రధాన కార్యదర్శిగా జిల్లా వెంకటేష్, సహాయ కార్యదర్శిగా మహ్మద్ సోహెల్, సలహాదారుడిగా అన్నెబోయిన దిలీప్, కార్యవర్గ సభ్యులుగా కంకల ఉదయ్‌కుమార్, దొంతరబోయిన సాయి, రెడపాక కిషోర్, సగ్గల కిరణ్, చెరుకు రవికాంత్, బొడిగె ప్రశాంత్, సోషల్ మీడియా ఇంచార్జి జవాజి మహేష్, జోగు నరేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి, కార్యవర్గాని కి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వార్డు స్థాయి నుండే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి బండ కిష్టయ్య, పార్టీ నాయకులు దుబ్బ కుమారస్వామి, అన్నెబోయిన రమేష్, బుస్సు మధుసూదన్, చెరుకు రామలింగం, అంబాల ప్రవీణ్, మారగోని అంజయ్య, అన్నెబోయిన కిష్టయ్య, దొంతరబోయిన శేఖర్, కాసర్ల రాజు, బొడిగె రామకృష్ణ, మిద్దెల మధు, చెరుకు వెంకటేష్, మహ్మద్ గాలీబ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వపరిపాలనా దినోత్సవం

చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త



మండల పరిధిలోని వెలిమినేడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో, పెద్దకాపర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఉరుమడ్లలలోని ప్రగతి, సాయి విద్యానికేతన్ పాఠశాలల్లో సోమవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులు, ప్రజాప్రతినిధులు, అనధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన వారికి బహుమతులను అంద జేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, బుగ్గోజు రామ లింగాచారి, వంతంగి నర్సింహా, కరస్పాండెంట్ గుత్తా మహేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు దేశబోయిన మల్లమ్మ పాపయ్య, మర్రి జలంధర్‌రెడ్డి, ఎంపిటిసి దేశబోయిన స్వరూపా నర్సింహా, ముద్దసాని నీతా వెంకటరమణారెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ ఆవుల నర్సింహా, ఆవుల మంజుల జానయ్య, నాతి శ్రీనివాస్, బొడ్డుపల్లి శ్రీనివాస్, నాతి శ్రీలత, మద్దెల అందాలు, మేడబోయిన ధనలక్ష్మి, కాటం సత్తయ్య, గోలి గణేష్, రేణుక, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వీరేశం

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీకి చెందిన పలువురు పార్టీ నాయకులు అనారోగ్యంతో వారి వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం వారిని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న పార్టీ నాయకుడు కర్నాటి లింగస్వామి, ఎండి జహీరుద్దీన్ అనారోగ్యంతో బాధపడుతున్న బెల్లె ప్రవీణ్, పల్లెపాడి సత్యనారాయణను ఆయన పరామర్శించారు. జహీరుద్దీన్, బెల్లపు ప్రవీణ్, పల్లెపాటి సత్యనారాయణలకు ఒక్కొక్కరికి రూ. 5 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, నాయకులు ఏర్పుల పరమేష్, బట్టు ఐలేష్, కుక్కల మోహన్, కొనసం అశోక్, కెనాల్ శ్రీనివాస్, నూతి సైదులు, అమరోజు నవీన్, జిట్ట భిక్షం, సల్లరాజు, ఎస్‌కె అక్రమ్, జిట్ట శేఖర్, సుంచు సైదులు ఉన్నారు.

## వ్యాపార అభివృద్ధికి ఆర్థిక సహాయం

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త



చిట్యాల మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంపాల వెంకన్న వ్యాపార అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం రూ. 15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకన్న, మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, నాయకులు ఏర్పుల పరమేష్, బట్టు ఐలేష్, కుక్కల మోహన్, కొనసం అశోక్, కెనాల్ శ్రీనివాస్, నూతి సైదులు, అమరోజు నవీన్, జిట్ట భిక్షం, సల్ల రాజు ఎస్‌కె అక్రమ్, జిట్ట శేఖర్, సుంచు సైదులు ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త



చిట్యాల మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. హెచ్ఎంగా హనీ, జిల్లా కలెక్టర్‌గా సాత్విక, ఎమ్మెల్యేగా వరుణ్ సందేశ్, జిల్లా విద్యాధికారిగా గీత, మండల విద్యాధికారిగా మణికంఠ, సర్పంచ్‌గా ప్రశాంత్, ఎంపీడీవోగా క్రాంతి, తహసీల్దార్‌గా భావన, ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబర్చిన వారికి ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ బుస్సు మధుసూదన్‌లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, భాస్కర్‌రెడ్డి, విద్యావాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త



అర్హులైన వారందరూ ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు శూపూరి రవీందర్ అన్నారు. సోమవారం 98, 100, 103 బూత్‌లలో ఆయుష్మాన్ భారత్‌కు సంబంధించిన ఈ కేవైసీ కార్యక్రమాన్ని పార్టీ పట్టణ అధ్యక్షుడు కూరెళ్ల శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, జిట్టా కృష్ణ, కన్నెబోయిన మహాలింగం, పల్లపు బుద్ధుడు, పల్లె వెంకన్న, కోళ్ల స్వామి, చికిలంమెట్ల అశోక్, పల్లపు రాజశేఖర్, రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సబ్ జూనియర్ త్రో బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త




జాతీయ సబ్ జూనియర్ త్రోబాల్ పోటీలకు స్థానిక గ్రీన్ గ్రో స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. సోమవారం పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ విద్యార్థులు నెక్కంటి సాయి జస్వంతి, బక్కతట్ల హేమంత్‌లు జాతీయ సబ్ జూనియర్ పోటీలకు ఎన్నికయ్యారని తెలిపారు. హైద్రాబాద్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ సబ్ జూనియర్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 28 నుండి 30వ తేదీ వరకు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో బిలాస్‌పూర్‌లో జరగనున్న పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ బండ వీణ అనిల్‌కుమార్‌రెడ్డి, పోల గోవర్ధన్, పీఈటి రాము తదితరులు అభినందించారు.

## ఇండ్ల పట్టాల పంపిణీ

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త




మున్సిపాలిటీలోని రెండవ వార్డుకు చెందిన ఆయూబ్‌నగర్ కాలనీకి చెందిన ఎస్‌కె మస్తార్, సయ్యద్, బష్కర్‌లకు ఇళ్ల పట్టాలను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అందజేశారు. జీవో నెంబర్ 58 ప్రకారం అర్హులైన మూడు కుటుంబాలకు పట్టాలను స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ పట్టాలు అందేలా సహకరించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ చైర్మన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ కోనేటి కృష్ణ, నాయకులు మెండె సైదులు, జిట్ట బొందయ్య, సిలివేరు శేఖర్, రుద్రవరం యాదయ్య, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ, జిగిని భిక్షంరెడ్డి, జయారపు శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

కోదాడ రూరల్, మార్చి 6 ప్రభాతవార్త

స్థానిక ఆర్టీసి డిపోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం డిపోలోని మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పట్టణ ప్రముఖ వైద్యురాలు ప్రమీల శ్రీపతిరెడ్డి మాట్లాడుతూ ఎంతో ఓపికతో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కండక్టర్లను కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, దానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ బి. సైదులు, మహిళా ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలు

*చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలకు గాయాలైన సంఘటన మండలంలోని వట్టిమర్తి గ్రామ స్టేజి వద్ద జాతీయ రహదారిపై సోమవారం చోటు చేసుకుంది. మునుగోడు మండలం కల్వలపల్లి గ్రామానికి చెందిన వంటెపాక నర్సింహ అతని భార్య కవితతో కలిసి వట్టిమర్తి గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. వట్టిమర్తి స్టేజి వద్ద రోడ్డు దాటుతుండగా విజయ వాడ నుండి హైద్రాబాద్ వైపు వెళ్తున్న లారీ వారు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహనంపై ఉన్న కవితకు స్వల్ప గాయాలు కాగా భర్త నర్సింహకు కాలు విరిగింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నార్కెట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు.

## రాజకీయ చైతన్యం వచ్చింది కేవలం టిడిపి ద్వారానే


*రామన్నపేట, మార్చి6 ప్రభాతవార*



బడుగు బలహీనవర్గాలకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టేనని పార్టీ పార్లమెంటు ఇంచార్జ్ కుందారపు కృష్ణమాచారి స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో నెలకొనిఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు ఆయన నిర్వహించి అనంతరం మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాలకు రాజ్యాధికారం ధక్కాలని తెలుగు దేశం పార్టీని వెలుగులోకి తెచ్చిన ఘనత నందమూరి తారకరామారావుకే దక్కిందన్నారు. అనంతరం ఆయన అడుగుజాడల్లో పయనిస్తూ తెలంగాణ రాజకీయాలో చైతన్యం తీసుకువచ్చిన నాయకుడు నారా చంద్రాబాబు నాయడని, ఆయన సారథ్యంలో మళ్లీ తెలంగాణలో అధికారం చేపట్ట నున్నట్లు వారు ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్ట మండల అద్యక్షులు నీల యాదయ్య, నాయకులు రాపోలు బలరాం, నకిరెకంటి గణేష్, మీర్జా ఫజల్‌బేగ్, కర్రె మల్లేష్, అనాధచారి, సత్తయ్య, రాములు, కందాల రాజేష్, తాటిపాముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పరీక్షలు చేయించుకున్న ఎమ్మేల్యే

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీలోని 7వ వార్డులో తిరుమలహిల్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సోమవారం కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు శిబిరంలో ఆయన పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఆయనకు కంటి అద్దాలు అందజేశారు. ఆయన వెంట ఎంఎల్‌సి రవిందర్‌రావు, ఎంపిపి నెమురుగొమ్మల స్నేహలత, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత దంత పరీక్షలు

*తిరుమలగిరి 06 ప్రభాతవార్త*



దంతాల డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా దంత వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 మందికి దంత పరక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా చికిత్సలు నిర్వహించి క్లిప్‌లు అమర్చారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు డా.రమేష్ పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్ర మంలో లయన్స్ కలబ్ అధ్యక్షులు రామచంద్రన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కార్యదర్శి సురేష్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త*



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన మంకాల మైసయ్య, కాటం సత్తయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సోమవారం మృతుల కుటుంబ సభ్యులను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన కలకోటి పెంటారెడ్డి, కూరాకుల మమత, దేశబోయిన యాదమ్మలు అనారోగ్యానికి గురై పలు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఒక్కో భాదిత కుటుంబానికి రూ. 5 వేల చొప్పున నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేష్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, సర్పంచ్ దేశబోయిన మలమ్మ పాపయ్య, గోలి గణేష్, సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, అంతటి పారిజాత నర్సింహ, వార్డు సభ్యులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, కర్నాటి అంజిరెడ్డి, దేశబోయిన మల్లేష్, కూరాకుల సురేష్, చెరుకు నాగరాజు, గోలి మహేష్, మేడి రాజు, చిరగోని గణేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెరుకు ఉషాగౌడ్ వర్ధంతి వేడుకలు

*చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త*



టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్ తండ్రి కవి, రచయిత, కమ్యూనిస్టు నేత, సాయుధ పోరాట యోధుడు డాక్టర్ ఉషాగౌడ్ 12వ వర్ధంతిని సోమవారం ఆయన స్వగ్రామమైన చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని ఉషాగౌడ్ సమాధి వద్ద సుధాకర్‌గౌడ్ - లక్ష్మి దంపతులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం జెఎస్‌కె ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉషాగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధులు అద్దంకి దయాకర్, పున్న కైలాష్‌నేత, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బెల్లయ్యనాయక్, గోమాసే శ్రీనివస్, ఎండి రియాజ్, అయోధ్యరెడ్డి, చరణ్, కౌశిక్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, అరుణోదయ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క, డీసీసీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, బాల్కొండ మాజీ ఎమ్మెల్యే అనిల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జడ్పీటీసి తండు సైదులుగౌడ్, నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, లొడంగి శ్రవణ్‌కుమార్, రాచకొండ కిష్టయ్య, కత్తుల లింగస్వామి, బొడిగె అంజయ్య, వరికుప్పల రాందాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఊషయ్య వర్ధంతి వేడుకలు

*చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త*



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చిన్నం ఊషయ్య 38వ వర్ధంతిని ఆ పార్టీ గ్రామశాఖ ఆధ్వర యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊషయ్య స్మారక స్థూపం వద్ద ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల కార్యదర్శి ఆరూరి శ్రీనులు పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. చిన్నతనం నుండే కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై గ్రామంలోని పలు సమస్యలపై జరిగే ఆందోళనలో పాల్గొనేవారని, ఆయన పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు నెల్లికంటి నర్సింహ, ఆరూరి శంభయ్య, పార్టీ కార్యదర్శి పంది నరేష్, పోలగోని సత్తయ్య, దేశబోయిన నర్సింహ, మామిడి రాములు, దేశబోయిన లింగస్వామి, ఆరూరి దుర్గయ్య, ఆరూరి నర్సింహ, దాసరి భిక్షం, గోలి నర్సింహ, మంకాల ముత్యాలు, వరికుప్పల నర్సింహ, గోలి సాయికిరణ్, ఆరూరి పవన్, కూరాకుల బాలు తదితరులు పాల్గొన్నారు.

## భాదితునికి ఆర్థిక సహాయం అందజేత

*చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త*



మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన బిజెపి గ్రామ బూత్ అధ్యక్షుడు అక్కెనపల్లి అనిల్‌కు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొంది ప్రస్తుతం ఇంటి వద్దనరే విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసి శేపూరి రవీందర్ సమకూర్చిన రూ. 5 వేల నగదును ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు భాదితునికి అందజేశారు. అనిల్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స చేయించుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదపలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహగౌడ్, సీనియర్ నాయకులు చికిలంమెట్ల అశోక్, శక్తి కేంద్రం ఇంచార్జి పీకె వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పాలడుగు నగేష్, నడికుడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో పారిశుద్యం అస్తవ్యస్తం


### ఎటుచూసినా పందుల స్వైరవిహారం

### పట్టించుకోని గ్రామపంచాయితీ పాలకవర్గవర్గం

*రామన్నపేట, మార్చి6 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో పారిశుద్యం పర్యవేక్షణ కొరవవడంతో పట్టించుకునే నాథుడే కరువయ్యారు. పేరుకే సర్పంచు ఉన్నా ఏనాడు ప్రజల బాగోగులు పట్టించుకుకోకుండా ఆదిపత్య రాజకీయాలకే ప్రాధాన్యతనివ్వడంతో పట్టణ అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాగా ప్రాతీ వార్డులో పర్యవేక్షణ కొరవడటంతో పారిశుద్యం అస్తవ్యస్తంగా మారింది. గ్రామపంచాయితీ పాలకవర్గం ఏనాడు వీటి పట్ల దృష్టి సారించకపోవడంతో సమస్య పెద్దదిగా మారింది. ఇప్పటికైనా పంచాయితీ ఉన్నతాధికారులు పట్టణంలో జరుగుతున్న అలసత్వ పనులను పర్యవేక్షిస్తూ పట్టణఅభివృద్దికి కృషిచేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.





# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

హాలియా, ప్రభాతవార్త. మార్చి 6:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాలిటీ చైర్పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ 1వ వార్డు ఇబ్రహీంపేట ప్రాథమిక పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ధనిక కులమతాల తేడా లేకుండా అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం రాష్ట్రానికే కాదు భారతదేశానికి గొప్ప నిదర్శనమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అలోచన రాష్ట్ర అభివృద్ధి , ప్రజల సంక్షేమం కొరకే ఇలాంటి మహోన్నత కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, మున్సిపాల్ కమీషనర్ వీరారెడ్డి, హాలియా పీహెచ్సీ రామకృష్ణ, కోఅప్షన్ చాపల సైదులు, నాయకులు అంజాద్ఖాన్, నాదెండ్ల వెంకటయ్య,



అయూబ్ఖాన్, అవుల వెంకన్న, చాపల రవి, అటో లింగయ్య, ఏఎన్ఎం, అశా వర్కర్లు, సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఇష్టదైవం గంగమ్మతల్లి

హాలియా, ప్రభాతవార్త. మార్చి 6:

యాదవుల ఇష్టదైవం గంగమ్మతల్లి అని ఎమ్మెల్యే నోముల భగత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జైవీర్రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్యాదవ్లు అన్నారు. సోమవారం అనుముల మండలం పాలెం గ్రామంలోని గంగమ్మతల్లి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, కుందూరు





వెంకట్రెడ్డి, సర్పంచ్లు బిళ్లకంటి లక్ష్మిశ్రీను, ధర్మారెడ్డి, చింతకాయల వెంకటేశ్వర్లు, పగిళ్ల వెంకటమ్మవెంకన్న, యూత్ అధ్యక్షులు కాట్నం నాగరాజుగౌడ్, గౌని రాజారమేష్యాదవ్, గౌరు సాయి, నాయకులు జక్కల శ్రీను, కాట్నం సైదులు, కట్టెబోయిన కృష్ణమూర్తి, పల్రెడ్డి భానుచందర్రెడ్డి, కాట్నం రామకృష్ణ, చింతకాయల సాయి, బ్రహ్మాచారి, తెల్కపలప్రసాద్, జక్కల రమేష్, కాట్నం కోటేష్, సైదాబాబు, నాగయ్య, మల్లయ్య, మూర్తి, బిక్షం, లక్ష్మయ్య, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకట్రెడ్డిపై హత్య కుట్ర కేసు నమోదు చేయాలి

హాలియా, ప్రభాతవార్త. మార్చి 6:


తెలంగాణ ఉద్యమ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్పై హత్య ప్రయత్న కుట్ర చేసిన పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెఉంకట్రెడ్డిపై పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల అంజనేయులుయాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలోని విశ్రాంత భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న నేత చెరుకు సుధాకర్ అని, తెలంగాణ ఉద్యమంలో పీడీ చట్టం కింద కేసులు ఎదుర్కొన్న వ్యక్తిని చంపేందుకు కుట్ర చేస్తున్నారని, కుట్రలను తిప్పి కొట్టేందుకు బహుజన సమాజం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, పిల్లి



వెంకట్యాదవ్, అన్నెబోయిన కొండలు, జోగు రమేస్ముదిరాజ్, అనిల్గౌడ్, షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

హుజూర్నగర్టౌన్ మార్చి 6 ప్రభాతవార్త



ఉత్తమ సేవలు అందించడం ద్వారానే ఉద్యోగులకు సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని సీనియర్ నాయకులుసాముల శివారెడ్డి, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ అన్నారు. గత నాలుగు రోజులుగా హుజూర్నగర్ 11వ వార్డులో నిర్వహించిన కంటి వెలుగు శిబిరం ముగింపు సందర్భంగా కంటి వెలుగు సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు ద్వారా అన్ని వర్గాలకు మేలు కలుగుతుందని,11వ వార్డులో 494 మంది శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకోగా వారిలో 134 మంది దృష్టిలోపం గల వారికి కళ్లజోళ్లు అందించడంతోపాటు 107 మందికి ఆపరేషన్ కొరకు రిఫర్ చేసినట్లు తెలిపారు. ఈ కార ్యక్రమంలో కస్తా ల శ్రావణ్, క్యాంప్ సూపర్వైజర్ ఇందిరాల రామకృష్ణ, డాక్టర్ సుష్మ, మల్లిక, శివకృష్ణ, హైమావతి, కార్యకర్తలు,కాంగ్రెస్ నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, కష్టాల సైదులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమం

చింతపల్లి, మార్చి6, ప్రభాతవార్త:



గర్భిణి స్త్రీ నమోదు , నెలవారి చెకప్ , ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయ్యేంతవరకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని చింతపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ శ్రీదేవి అన్నారు. సోమవారం చింతపల్లి పిహెచ్సిలో ఆశా కార్యకర్తలతో ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో గర్భిణి స్త్రీలకు కాన్పు అయ్యేవరకు తగిన సూచనలు సలహాలు అందించాలని ఆశాకార్తలకు సూచించారు. అదేవిదంగా వారికి వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం,టీకా తదితర విషయాలపై అవగాహన కలిగించాలని, వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యకక్రమంలో సూపర్వైజర్ విజయ,ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశాకార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు మానవాళి వెలుగులు

హాలియా, ప్రభాతవార్త. మార్చి 6:



మహిళలు మానవాళి వెలుగులు అని అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న అన్నారు. సోమవారం పాఠశాలలో మహిళా దినోత్సవాన్ని పుర్సకరించుకొని మహిళా ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి మానవ సమాజంలో మహిళల పాత్ర కీలకమైదని, అందకే మహిళలే మానవజాతికి వెలుగులు అవుతున్నారన్నారు. మహిళల అభ్యునతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు మందా సైదులురావుగౌతమ్, సన్మాన గ్రహీతలు వడ్డ్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, కొరేపాక చంద్రకళ, జేరిపోతు లక్ష్మినామిరెడ్డి, సులోచన, రమాదేవి, సౌమ్య, ఉపాధ్యాయులు తుమ్మకొమ్మ రామకృష్ణ, తీగల మల్లీఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించిన హాలియా విద్యార్థులు

హాలియా, ప్రభాతవార్త. మార్చి 6:



ఈనెల 5వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా అత్మకూర్లోని పీఎస్ గార్డెన్స్లో నిర్వహించిన సుమన్ శోటోఖాన్ కరాటే అకాడమీ అధ్వర్యంలో నిర్వహించిన 3వ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హాలియాలోని అకాంక్ష, కృష్ణవేణి పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు తమ ఉత్తమ ప్రతిభను కనబరిచి మెడల్స్లను సాధించారు. కటాస్ విభాగంలో గీతాంజలి, తరుణి, నాగచైతన్య, షణ్ముకర్, కార్తీక్ గోల్డ్ మెడల్స్, గౌతమ, ప్రణతి, భువన, ప్రవీణ్, నజింబాబ, సాత్వీక్లు సిల్వర్ మెడల్స్, దీక్షిత, గాయత్రి, అర్జున్, రేషిత, నవతేజ్నందన్, వర్మలు,బ్రౌంజ్ మెడల్స్లను సాధించారు. విద్యార్థులకు సినీ నటులు దిల్ రమేష్ మెడల్స్, సర్టిఫికెటల్లను అందజేసి అభినందించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించిన విద్యార్తులను కరాటే మస్టార్ పోతుగంటి శ్రీనివాస్, అకాంక్ష పాఠశాల ప్రిన్సిపాల్ మెదాల రవీందర్, కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రభాకర్, సతీష్రెడ్డిలు విద్యార్థులకు ప్రత్యేక అభినందలు తెలిపారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది

మఠంపల్లి మార్చి 6 ప్రభాతవార్త

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ ్చయ్య అన్నారు. సోమవారమండలంలోని వివిధ గ్రామాల్లో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆదేశాల మేరకు చౌటపల్లి గ్రామంలో వివిధ కారణాలతో అనారోగ్యంతో సిఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకున్న అయితగాని లక్ష్మికి రూ.60 వేలు, తొడేటి వెంకటేశ్వర్లుకు రూ.40,500లు, వర్ధాపురం గ్రామానికి చెందిన ఎడమర్తి శైలజకు రూ.30వేలు, విశ్వనాధుల అంజయ్యకు రూ.42వేల చెక్కులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడు లేని విధంగా ఆపదలో ఉన్నవారికి సిఎం రిలీఫ్ఫండ్ ఎల్వోసిలను పెద్ద సంఖ్యలో బాధితులకు అందజేసిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందని నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని వాటిని ప్రజలలోకి తీసుకు వెళ్లాల్సిన బాధ ్యత అందరిపై ఉందని, రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార ్యక్రమంలో చౌటపల్లి సర్పంచ్ గుండెపంగు కళా ్యణి నరేష్, ఉపసర్పంచ్ ఆదిలక్ష్మి, మాజీ ఎంపిపి లక్ష్మి వెంకటనారాయణ, రమావత్ రవీందర్నాయక్, పఠాన్ హాఫీజ్ఖాన్, బత్తుల సైదయ్య, చల్లపురెడ్డి రమణారెడ్డి, సరిత, కృష్ణయ్య, విశ్వనాధుల వెంకటేశ్వర్లు, మట్టయ ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంబావిలో చలివేంద్రం ప్రారంభం

చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త




చౌటుప్పల్ మండలం ఎల్లంబావికి చెందిన కంకల వెంకయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కంకల బీరయ్య సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచు గుర్రం కొండయ్య సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పన్నాల ప్రతాప్‌రెడ్డి, దేవేందర్, కంకల కృష్ణ, సత్యమూర్తి, కంకల మల్లయ్య తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ తోడ్పాటు అభినందనీయం

చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని సర్పంచు ఆకుల సునిత శ్రీకాంత్, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్యలు అన్నారు. ఎస్.లింగోటం గ్రామంలోని జెడ్పీ, ఎంపిపి పాఠశాలల్లో సోమవారం దివీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా॥శశిధర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు చేసి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## పేదల ఆకలి తీర్చడమే ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు లక్ష్యం

చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త

పేద ప్రజల ఆకలి తీర్చడమే ఆయాన్ష్ భార్గవ్ సేవా ట్రస్టు ప్రధాన



లక్ష్యమని ట్రస్టు చైర్మన్ బోదుల మురళి అన్నారు. మున్సిపల్ కేంద్రానికి చెందిన అప్పిడి శ్రీకాంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం ట్రస్టు 149వ అన్నదానాన్ని పురస్కరించుకుని స్థానిక రామాలయం వద్ద వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సహాయకులు రిజ్వాన్, భరత్, శ్రీకాంత్‌రెడ్డి, మున్నా తదితరులున్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలి

బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని బీబీనగర్ గ్రామ పంచాయతీలో సోమవారం సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. దేశ అత్యున్నత స్థానంలో మహిళల ఉండన్న విషయాన్ని గుర్తించి అన్ని రంగాల్లో రాణించాలన్నారు.

## ఎల్లగిరిలో కల్తీ పాల వ్యాపారి ఇంటిపై ఎస్ఓటి పోలీసుల దాడులు



చౌటుప్పల్, మార్చి 6 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామంలో సోమవారం ఎస్ఓటి పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కల్తీ పాల వ్యాపారం చేస్తున్న పక్కా సమాచారంతో గ్రామానికి చెందిన బాలెం శేఖర్ ఇంటిపై దాడి చేశారు. దాడుల్లో అక్రమంగా కల్తీ పాల తయారీకి ఉపయోగించే 14 కిలోల మిల్కు పౌడర్, హైడ్రోజన్ ఫెరాక్సైడ్‌తో పాటు 110 లీటర్ల కల్తీ పాలను స్వాధీనం చేసుకుని కల్తీ పాలను తయారు చేస్తున్న బాలెం శేఖర్‌ను అరెస్టు చేశారు.

## కోమటిరెడ్డి వ్యాక్యల పట్ల గౌడ సంఘం నాయకులు ఆగ్రహం


సంస్థాన్‌నారాయణపురం, మార్చి 6 ప్రభాతవార్త



బిసి సామాజిక వర్గానికి చెందిన చెరుకు సుధాకర్‌గౌడ్‌ను చంపుతా అని దుర్భాషలు ఆడుతూ మాట్లాడిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ గౌడ సంఘం రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్యగౌడ్ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా నారాయణపురంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. గౌడ కులస్తులను చిన్నచూపుగా చూస్తూ వ్యక్తిగత విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. చెరుకు సుధాకర్‌గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉప సంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు పందుల యాదగిరి, వీరమల్ల కార్తీక్, యాదగిరి, లింగస్వామి, సుర్వి లింగస్వామి, మొగుదాల సత్తయ్య, గంగాపురం శ్రీరాములు, లింగస్వామి, గుండు లింగన్న, వెంకటేష్, కిరణ్, పాలకుర రాజు, పొట్ట జంగయ్య, బాలరాజు, శంకర్, మల్లేశం తదితరులున్నారు.

## బట్టుగూడెం విద్యార్థులకు 'దివీస్' వాటర్ బాటిల్స్ అందజేత

బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు-మనబడి కార్యక్రమంలో భాగంగా బట్టుగూడెం ప్రాథమిక పాఠశాలలో తుది దశకు చేరుకున్న పనులను సోమవారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సందర్శించి పరిశీలించారు. అదే విధంగా దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో విద్యార్థులకు సమకూర్చిన తాగునీటి బాటిల్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరకంటి బాలచందర్, సర్పంచు గగ్గేళ్లపల్లి మాధవి పురుషోత్తంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## కరాటేలో మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త



ఇటీవల హన్మకొండ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ఒకినోవా స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమికి చెందిన కటా విభాగంలో ఎండి.ముజహిద్ బ్రాన్స్ మెడల్, కె.అనిరుద్ గోల్డ్ మెడల్, నితిష్ బ్రాన్స్ మెడల్, భాను గోల్డ్ మెడల్, బాలాజీ గోల్డ్ మెడల్, విగ్నేష్ సిల్వర్, ఎండి.ఫిరోజ్ సిల్వర్, జగదీష్ గోల్డ్, నమిత్ గోల్డ్ మెడల్‌ను సాధించారు. స్పర్రింగ్ విభాగంలో అనిరుద్ సిల్వర్, నితీష్ సిల్వర్, శ్రీకర్ సి ల్వర్, ఎండి.ముజహిద్ సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. ఈ సదర్భంగా బీబీనగర్ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా కోచ్ శివకాల ప్రశాంత్‌లు మాట్లాడుతూ విద్యా ర్యర్థుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీసేందుకు ఒకినోవా స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ అందిస్తున్న తోడ్పాటును వారు అభినందించారు.

## శ్రీ బీరప్ప స్వామి కామరాతి అమ్మవారిని దర్శించుకున్న సోము రమేష్



బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవిల కళ్యాణ మహోత్సవ సందర్భంగా సోమవారం బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షులు సోము రమేష్ కురుమ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోము నరసింహా, సోము ముత్యాలు, సోము శంకర్, రావుల జంగయ్య, ఎమ్మ లక్ష్మయ్య, పెద్ద కురుమ కడెం జంగయ్య, మంగ లింగేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులున్నారు.

## నేడు క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభం

బీబీనగర్, మార్చి 6 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రాయరావుపేట క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించడం జరుగుతుందని గ్రామ క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వాహణ ప్రాంతాన్ని ఆదివారం ఎంపిపి సుధాకర్‌గౌడ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని, గ్రామీణ క్రీడా కారుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదపడుతాయన్నారు. ప్రారంభోత్సవానికి సర్పంచు బొర్ర సంతోష రమేష్, ఎంపిటిసి ఎరుకల విజయలక్ష్మీ పాండురంగం, ఉప సర్పంచు నాశబోయిన శ్రీనివాస్, సెక్రటరీ, వార్డు సభ్యులు, వివిధ విభాగాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## బత్తాయి తోటలో అందర్ భహర్ ఆడుతున్న స్థావరంపై పోలీసుల మెరుపుదాడి

### -7గురు అరెస్టు రూ.17760 నగదు, 5సెల్ ఫోన్లు, 4బైక్‌లు స్వాధీనం కేసు నమోదు

**మాడ్గులపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:**
మాడ్గులపల్లి మండల శివారులోని దేవిరెడ్డి గోపాల్‌రెడ్డికి చెందిన బత్తాయి తోటలో అందర్ భహర్ ఆడుతున్నారన్నా నమ్మదగిన సమాచారంతో ఎస్ఐ కైగూరి నరేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అందర్ భహర్ ఆడుతున్న స్థావరంపై మెరుపు దాడి చేయడం జరిగింది. అందర్ భహర్ ఆడుతున్న జె.వెంకన్న, ఎ.లక్ష్మారెడ్డి, పి.సైదులు, ఎస్.ప్రకాష్, షేక్ చాంద్‌పాషా, టి.వెంకన్న, నాగరాజులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. అందర్ భహర్ ఆడుతున్న వారి వద్ద నుంచి రూ.17760నగదు, 5సెల్ ఫోన్లు, 4ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ కైగూరి నరేష్ మాట్లాడుతూ చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై పేకాట, బెట్టింగులు ఆడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షస్తామని ఆయన

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**వేములపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి పుట్టల సునీత, జడ్పీటిసి ఇరుగు మంగమ్మ కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటి చెప్పాలన్నారు. మారుతున్న కాలానికి అనుకూలంగా మహిళలు చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్ని రంగాల్లో అర్ధబాగమైన మహిళలు సమానత్వం కోసం మగవారితో పోటీపడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అజ్మీరా దేవిక, వైస్ ఎంపిపి పాదూరి గోవర్ధని, సర్పంచ్‌లు మజ్జిగపు పద్మ,



అనిరెడ్డి, నాగలక్ష్మి, చెర్కుపల్లి కృష్ణవేణి, ఎంపిటిసిలు చలబట్ల చైతన్య, గడ్డం రాములమ్మ, మేక లలితతో పాటు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌తోనే అన్నివర్గాల అభివృద్ధి జరిగింది

**చండూరు/గట్టుప్పల్,మార్చి6,ప్రభాతవార్త:**
ఎన్టీఆర్‌తోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో చైతన్యవంతులయ్యారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. మునుగోడు నియోజకవర్గం గట్టుప్పల్ మండల కేంద్రంలో టిడిపి భువనగిరి పార్లమెంటు అధ్యక్షుడు కృష్ణమాచారితో కలిసి సోమవారం టిడిపి మండల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి, ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలితో ఇంటింటికి పార్టీ చేసిన అభివృధినద కార్యక్రమాలు వివరిసూనత కరపత్రాలు పంపిణి చేశారు. అనంతరం ఐలయ్యయాదవ్ మాట్లాడుతూ పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి మండలిక వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజలవద్దకే పాలనను తెచ్చిన పార్టీ టిడిపి అన్నారు. ప్రజలే దేవుళ్లు, ,సమాజమే దేవాలయం అన్న గొప్ప నాయకుడు ఎన్టీఆర్‌అని అన్నారు. హైద్రాబాద్ నడిగడ్డలో పుట్టిన పార్టీకి పూర్వ వైభవం కోసం ప్రజలు సహకరించాలన్నారు.పేద ప్రజల సంక్షేమ కార్యక్రమాలు వృద్దాప్య పించన్, రూపాయికి కిలో బియ్యం,ఉచిత విద్యుత్ వంటివి రాష్ట్రంలోఎన్టీఆర్ మొదలుపెట్టారని పేర్కొన్నారు. బిసిలు, మహిళలకు రాజ్యాధికారం భాగాస్వామ్యం కల్పించి ఆర్థికంగా సమాజికంగా అన్ని రంగాలలో అభివృద్ధికి ఎన్టీఆర్, చంద్రబాబు నాయకడు దోహదపడ్డారని తెలిపారు.ఆ సంపదతోనే రాష్ట్రంలో కేసిఆర్ రాజమేలుతున్నాడని , అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. తెలంగాణలో టిడిపి బలోపేతం కోసం ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ప్రధాన



కార్యదర్శి మక్కెన అప్పారావు, గట్టుప్పల్ , మునుగోడు, నాంపల్లి మండల పార్టీ కన్వీనర్‌లు నెట్టు శ్రీకాంత్, రావెల అంతోని, మొగుదాల పార్వతమ్మ,నాయకులు గడ్డం కృష్ణయ్య, ఎండి.పాషా , షరీఫ్,పగడాల లింగయ్య,పెట్టుగాళ్ల అంజయ్య, బోళ్ల శంకర్, సూరేపల్లి నరసింహ, చింతకాయల రాజు, శ్రీకాంత్, పేదగని రాములు, కోణం రాము, అవ్వరి సుబ్బారావు, గంజి పరంధాములు,బద్దుల వెంకటేష్,కంపా రాములు, శ్రీశైలం, పంకర్ల సుదాకర్, నరేష్, మహేష్,జకనకలి సైదులు, వీరమల్ల జంగయ్య, పంతంగా సత్తయ్య, బొల్లపెల్లి బగవంతు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి పెద్ద పీట

**చింతపల్లి, మార్చి6, ప్రభాతవార్త:**
మహిళాసంక్షేమానికి పాటుపడిన ఏకైక నాయకుడు కెసిఆర్ అని, తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్‌లో అంగన్వాడీ చింతపల్లి ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మహిళాదినోత్స కార్యక్రమానికి రవీంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎక్కడా కనీవిని ఎరుగనిరీతిలో తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అన్ని రంగాలలో మహిళలు పురుషులతో సమానంగా రాణిస్తున్నారని ,సిఎం కెసిఆర్ మహిళలకోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శమని,రాష్ట్ర ప్రజలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఆశాకార్యకర్తల పనితీరు గుర్తించి మొదటివారంలోనే వేతనాలు అందజేయండంజరుగుతుందన్నారు. అదేవిదంగా మహిళల రక్షణ కోసం షీటిం ఏర్పాటు, అంగన్వాడీలద్వారా గర్భిణి స్త్రీలకు , బాలింతలకు పౌష్టికాహారం, కెసిఆర్‌కిటి ఇలాంటే ఎన్నో



పథకాలు మహిళలకోసం ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేయడం జరిగుతోందని తెలిపారు.మహిళలను ఇబ్బంది పెడితే ఉపేక్షించేదిలేదని, ఎతంటివారినైనా కఠినంగా శిక్షించేలా సిఎం ప్రత్యేకచట్టాలను తీసుకువచ్చారని అన్నారు.నల్లగొండజిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్ చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి, ఎంపిపి కొండూరు భవాని పవన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి ,ఎంపిటిసిలు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్,చెట్టిపల్లి కిష్టమ్మ రాములు, గొడుకొండ్ల సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, సిడిపివో లావణ్యకుమారి, ఎంపిడివో రాజు, అంగన్వాడీ సూపర్వైజర్‌లు , అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు , పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఉరివేసుకుని వ్యక్తిమృతి


**మాడ్గులపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:**



గత కొంతకాలంగా జరుగుతున్న కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మాడ్గులపల్లి మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన గుణగంటి శ్రీను(37) గత ఏడు సంవత్సరాల క్రితం మండలంలోని పాములపాడు గ్రామానికి వచ్చి ధాన్యం మిల్లు కొనుగోలు చేసి కుటుంబంతో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. ఆస్తి పంపకాల విషయంలో గత కొంతకాలంగా మృతుని తల్లిదండ్రులు అక్క తమ్ముడితో గొడవలు జరుగుతున్నాయి. కుటుంబ సభ్యులతో జరుగుతున్న గొడవలకు మనస్తాపం చెంది శ్రీను ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు బంధువులు స్థానికులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వేములపల్లి ఎస్ఐ శ్రీను తెలిపారు.

## బొమ్మకల్లులో ఘనంగా మహిళ దినోత్సవం

**మాడ్గులపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:**



సమాజంలో సగభాగం ఉన్నటు వంటి మహిళలు తమకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింతగా ముందుకు సాగాలని సర్పంచ్‌ల సంఘం మండలాధ్యక్షుడు, గ్రామ పంచాయతీ సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు వడ్డే సరిత, చింతమల్ల వెంకటమ్మ, ఎఎన్ఎం శిల్ప, ఆశావర్కర్ బొమ్మకంటి మణెమ్మలను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ ప్రధానోపాధ్యాయుడు గుర్రం విజయభాస్కర్‌రెడ్డి, అంగన్‌వాడీ సహాయకురాలు బొమ్మకంటి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సమగ్రాభివృద్ధికి కృషి : సర్పంచ్ తూనం శోభ



**మాడ్గులపల్లి, మార్చి 6 ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధికి కెటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుని మాడ్గులపల్లి గ్రామపంచాయతీ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని గ్రామపంచాయతీ సర్పంచ్ తూనం శోభ అన్నారు. సోమవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.15లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేయనున్న సిసిరోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోకల రాజు, కట్టా సిద్ధార్థరెడ్డి, గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు రాద్రాక్షి అలివేలువెంకన్న , బిఆర్ఎస్ రైతు విభాగం మండలాధ్యక్షుడు జూకూరి స్టాలిన్, నాయకులు రమనుజరెడ్డి, కట్టా సత్యనారాయణరెడ్డి, సుధీర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి:

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అధనపు కలెక్టర్ భాస్కర్ రావు ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 82 ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తగు ఆదేశాలు జారీ చేశారు. డబుల్‌బెడ్ రూమ్, భూ సమస్యలకు సంబంధించి క్షేత్రస్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రజలకు అవగాహన కలిగించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో



పరిష్కారం కాని సమస్యలను మాత్రమే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

# మోడి ప్రభుత్వానికి పతనం తప్పదు

తిప్పర్తి, మార్చి 6, ప్రభాతవార్త:

ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్దత కల్పించకపోతే ప్రధాని మోదీ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎమ్మార్పిఎస్ నల్లగొండ ఇంచార్జి బోడ సునీల్ మాదిగ ఎమ్మెస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జి బకరం శ్రీనివాస్ మాదిగలు అన్నారు. ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర ఏడవ రోజు నకిరేకల్ నుండి తిప్పర్తి మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా పాదయాత్ర బృందానికి స్వాగతం పలికారు. తిప్పర్తి అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎస్సీ వర్గీకరణ సాధన లక్ష్యంగా పాదయాత్ర చేపడుతున్నట్లు వారు మాట్లాడారు. బిజెపి పార్టీ ఎన్నికల సందర్భంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లో ఎస్సీల వర్గీకరణ బిల్లును పెట్టి ఆమోదిస్తామని చెప్పి మాదిగలకు ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న నేటికి పార్లమెంట్‌లో ఒక అడుగు కూడా ముందుకు వేయకుండా మాదిగలని మోసం చేస్తున్న బిజెపి పారీని మాదిగ, మాదిగ ఉపకులాలు, ఎండగడుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం సభ్యులు ఎమ్మార్పిఎస్ జిల్లా కోకన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఇంచార్జి మామిడి కర్ణాకర్ మాదిగ, గ్యార శ్రీనివాస్, కత్తుల సన్నీ, వడ్డె రంజీత్ శేఖర్, ఎమ్మార్పిఎస్ తిప్పర్తి మండల ఇంచార్జి ఊదరి నవీన్ మాదిగ, నల్లగొండ మండల ఇంచార్జి బొజ్జ దేవయ్య మాదిగ, దారమళ్ళ సాయికుమార్, కిన్నెర విజ్ఞాన్, మేడి గణేష్, మంద జ్ఞానేశ్వర్,



వంగూరి ఉదయ్ చంద్, దరమల్ల విక్రమ్, దేవరకొండ భాను, కొండేటి హరికృష్ణ, పల్లె శివ, నల్లసైదులు, ఇంద్రకంటి యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# యాదవ హక్కుల పోరాట సమితి నల్లగొండ జిల్లా ప్రసిడెంట్‌గా తిరుగుడు రవి యాదవ్

నల్లగొండ అర్బన్, మార్చి

ప్రభాతవార్త: యాదవ హక్కుల పోరాట సమితి నల్లగొండ జిల్లా ప్రసిడెంట్‌గా తిరుగుడు రవి యాదవ్‌ను ప్రకటించిన జాతీయ అధ్యక్షుడు మేకలరాములు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్ అదే విధముగా టౌన్ ప్రసిడెంట్ ముంత ఆంజనేయులు యాదవ్‌ను ప్రకటించటం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు జెట్టింగ్ వెంకట్ నర్సయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మద్ది శ్రీను యాదవ్, బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పిల్లి రామరాజుయాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల రాములన్న మాట్లాడుతూ యాదవ్‌లకు అన్యాయము జరుగుతున్నదని యాదవ్ కార్పొరేషనల్ ఏర్పడితేనే యాదవ్‌లకు నయము జరుగుతదని రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలకల శ్రీనివాస్ యాదవ్, వెంకట్ నర్సయ్యయాదవ్, ఎన్నో కార్యక్రమములో పాల్గొన్నాడని రవి యాదవ్ మంచి ధైర్య వంతుడని, జాతికి



ఉపయోగపడాలని తెలిపినారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ నా వంతు సాహకారంతో యాదవ్‌లకు అండగా ఉంటానని తెలిపినారు.

# విద్యుత్ సమస్యల ఫిర్యాదులు పరిష్కరించాలి

మిర్యాలగూడ క్రైం, మార్చి 6 ప్రభాతవార్త



విద్యుత్ సేవల్లో సమస్యల గుర్తింపుతో పాటు వినియోగదారులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యల గుర్తింపుకు వినియోగదారుల పరిష్కారవేదిక ఏర్పాటు చేసినట్లు సంఘం చైర్మన్ దిలీప్‌కుమార్, సభ్యులు నాగేశ్వరావులు పేర్కొన్నారు సోమవారం మిర్యాలగూడ విద్యుత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినియోగదారుల సమస్యలు పరిష్కర వేదికలో వారు పాల్గొని కరెంట్ వినియోగదారుల నుంచి పలు ఫిర్యాదులు స్వీకరించారు. బిల్లు చెల్లింపుల్లో హెచ్చు తగ్గులులో లోఓల్టేజి తదితర సమస్యలు నోట్ చేసుకొని వాటి పరిష్కరం కోసం ప్రతిపదనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఇ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న భగత్

త్రిపురారం, మార్చి 6 ప్రభాతవార్త



త్రిపురారం మండలం నీలాయిగూడెంలో సోమవారం జరిగిన గంగదేవర(గంగమ్మతల్లి) జాతరలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, నిడమనూరు ఎఎంసి చైర్మన్ మల్ల చంద్రారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక యాదవ సంఘం జాతర నిర్వహన ఆహ్వకమిటి మేరకు జాతరకు విచ్చేసిన అయనను సంప్రదాయబద్దంగా ఆహ్వనించి యువకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలందరు సుఖ, సౌభ్యాలతో, పాడి పంటలతో చల్లగా ఉండేలా చూడాలంటూ అమ్మవారిని ప్రార్థించారు. మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్, ఫామోజు వెంకటాచారి, జయంరానాయక్, నాయకులు గజ్జెల ధర్మారెడ్డి , గుడిపాటి నగేష్, కుర్రా లింగయ్యయాదవ్, కుర్ర శ్రీను, ఫామోజు బుచ్చయ్య, రేపాల నాగేశ్వర్‌రావు, సైదులు, పూల సుధాకర్, శ్రీనివాస్, రాంబాబు, ముల కలకాలువ సర్పంచ్ భోగబోయిన రాజుయాదవ్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన రామలింగేశ్వరస్వామి జాతర

చండూరు,మార్చి 6,ప్రభాతవార్త:



చండడూరు మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో వెలసిన రామలింగేశ్వరస్వామి జాతర వేడుకలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. జాతరను పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే కూసుకంట్ల ప్రభాకర్‌రెడ్డి వేకువజాముననే పట్ట వస్త్రాలు, తలంబ్రాలు స్వామివారికి సమర్పించారు. అనంతరం ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఆలయ కమిటీవారు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ గజ్జెల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఎతపు మధుసూదన్‌రావు, కురుపాటి సైదులు, కురుపాటి సుదర్శన్, మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరగోని వెంకన్న, జిల్లా రైతు సమన్వయ సమితి డైరెక్టర్ కోడి వెంకన్న, గ్రామస్తులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళాదినోత్సవ వేడుకలు

చండూరు,మార్చి 6,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాత పాల్గొని మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రెసిడెంట్ తాడిచెట్టు అనురాధ, ట్రెజరర్ సముద్రాల ఉమారాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, అంగన్వాడీ టీచర్లు సునీత, కేదారి, మన్నెమ్మ, సునీత, జగదీశ్వరి, విజయ నిర్మల , అస్మాబేగం, సునీత, శిరీష, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద క్రీడాకారిణికి చేయుతనిద్దాం

చండూరు/గటుప్పల్,మార్చి 6,ప్రభాతవార్త:

చండూరు మండలం శేర్దేపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కబడ్డి క్రీడాకారిణి గంట గీత ఇటీవల నల్లగొండలో జరిగిన సెలక్షన్స్‌లో నేపాల్‌లో జరుగబోయే కబడ్డి పోటీలకు అర్హత సాధించింది. అక్కడికి వెళ్లడానికి అయ్యే ఖర్చు ఆ పేదకుటుంబానికి భారమయ్యాయి. దీంతో దిగులుతో ఉన్న గీత ఆర్థిక సహాయం కోసం ఎదురు చూస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తోడ్పాడు అందించాలని తనకు తగిన సహాయం అందించాలని గంట గీత పలువురిని వేడుకొంటోంది

# హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, మార్చి 6, ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండల కేంద్రంలో ఈ రోజు జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, ఉట్లపల్లి సర్పంచ్ ఎస్.కె మదర్సా, బిఆర్ఎస్ నాయకులు పాల్గొని హోలి పండుగను జరుపుకునే తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అంగరంగ వైభవంగా సంతోషంగా జరు పుకోవాలని మరియు తెలంగాణ ప్రజలందరికి హోలి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజలపై గ్యాస్ భారాన్ని మోపడం దారుణం

డిండి, మార్చి 6 (ప్రభాతవార్త)

అడ్డు అదుపు లేకుండా వంట గ్యాస్ ధరలు పెంచి కేంద్రం ప్రజలపై మోయలేని భారాన్ని మోపడం సిగ్గుచేటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, శ్రీ రామదాసు కనకాచారిలు విమర్శించారు. సోమవారం సిపిఐ ఏఐటియుసి ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలను గ్రామపంచాయతీ వర్కర్లకు సమగ్రక వేతన అందించాలని సిపిఐ కార్యాలయం నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్డగోలుగా గ్యాస్ ధరలు పెంచి కేంద్రం సామాన్యుడి నడ్డి విరిచిందని తరుచూ సిలిండర్ ధర పెంచుతూ వంటింట్లో మంట రేపుతున్న మోడీ ప్రభుత్వానికి చరమ గీతం పాడాలన్నారు. డొమెస్టిక్ సిలిండర్‌పై రూ.50 చొప్పున, కమర్షియల్ సిలిండర్ పై రూ.350 చొప్పున పెంచడం దారుణమైన చర్య అన్నారు. రెండు లక్షల 14 వేల కోట్ల రూపాయలను యూపీఏ ప్రభుత్వం హయాంలో సబ్సిడీ కింద ఇచ్చారని,బీజేపీ ప్రభుత్వం 37,209కోట్ల సబ్సిడీ ఇస్తుందంటే ఎంత తగ్గించిందనేది అర్థమవుతుందన్నారు. 2014లో బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు ఒక్కో సిలిండర్ మీద 350 సబ్సిడీ ఉండేదని క్రమంగా తగ్గిస్తూ ఇప్పుడు సున్నా చేశారన్నారు. దేశంలో వాణిజ్య సిలిండర్ ధరలు పెరగడం ఈ ఏడాదిలో ఇది రెండోసారని, నాడు గ్యాస్ ధరలు 400 ఉంటే అప్పటి బిజెపి నేతలు గగ్గోలు పెట్టారని,స్మృతి ఇరానీ గ్యాస్ బండతో రోడ్ల మీద ధర్నా చేసిందని,ఇప్పుడు



అదే స్మృతి ఇరాని కేంద్రమంత్రిగా ఉండి ప్రజలకు ఎం ఒరగబెట్టారని అన్నారు.బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి ఒకవైపు పెట్రోలు, డీజిల్ ధరలను పెంచి సామాన్యుడి ప్రయాణాన్ని భారంగా మార్చిన మోదీ ప్రభుత్వం మరోవైపు వంటగ్యాస్ సిలిండర్ల ధరలను పెంచుతూ జేబులు గుల్ల అయ్యే దుస్థితిని తీసుకొచ్చిందని రాబోవు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో గోనకల్ సర్పంచి బొల్లే మంజుల శైలేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు హనుమాండ్ల కేశవులు,వంకేశ్వరం చక్రి, భయ్యా శ్రీను,టీ.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, సురిగి వినయ్,భూషిపాక లింగమయ్య, సలీం,సైదులు,రమావత్ జవహర్,ఎడ్ల శ్రీను,నూనె రాములమ్మ,వంకేశ్వరం రమ, గోరటి స్రవంతి, దామెర్ల బాలమ్మ పాల్గొన్నారు

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు రద్దు చేయాలని సిపిఐ అధ్వర్యంలో వినతి

మిర్యాలగూడ క్రైం, మార్చి 6 (ప్రభాతవార్త)



పారదర్శకత లోపించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపును రద్దు చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం మిర్యాలగూడ ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి తహశీల్దార్ అనిల్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో 560 డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను పంచడంలో పూర్తిగా అవకతవకలు జరిగినట్లు ఆరోపించారు. ఒక్కొక వార్డు నుంచి వందల సంఖ్యలో దరఖాస్తులు రాగా కేవలం 12 నుంచి 20 వరకు మాత్రమే పంచారన్నారు. డ్రా పద్దతిలో ఇండ్లు కేటాయించడం వల్ల పేదలకు అన్యాయం జరిగిందన్నారు. ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్థిక స్థితిమంతులకు ఇండ్లు దక్కాయన్నారు. తక్షణమే కేటాయింపులు రద్దు చేసి రీఎంక్వయిరీ చేసి నిరుద పేదలు వికలాంగులకు ఇవ్వాలని కోరారు. ఇంటి స్థలాలు ఉన్న వారికే నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎండి సయ్యద్, లింగానాయక్, రాజేశ్వరి, షమీం, వెంకన్న, మహాలక్ష్మి, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు ప్రతి ఇంటి వెలుగు-ఎంపిపి

నార్కట్‌పల్లి, మార్చి 6 (ప్రభాతవార్త)

గ్రామాలలో ప్రతి ఒక్కరి ఇంటిలో అంధత్వ సమస్య నివారణ జరిగి కొత్త వెలుగుల నింపడం కోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం మండలంలోని చిప్పలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు.100 వారాల పాటు కొనసాగే కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు మరియు ప్రజా ప్రతినిధులపై ఉందని ఆయన అన్నారు.త్వరలో పల్లె దవాఖానాలు కూడా ప్రారంభించనున్నట్లు తెలిపారు.అనంతరం గ్రామంలోని పలు వీధుల్లో కలియతిరిగి పలు సమస్యలను పరిష్కరించారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వలిగొండ



కలమ్మ జీడికల్, ఉపసర్పంచ్ బత్తిని రాంబాబు, బత్తిని రమేష్, శ్రీను, లింగస్వామి, అనిల్, అమ్మ, ప్రియాంక, రమేష్, పంచాయితీ కార్యదర్శి శారద, వైద్య అధికారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్నిరంగాల్లో ఎదగాలి

డిండి, మార్చి 6 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని సోమవారం రోజున ఐసీడీఎస్ వారి ఆధ్వర్యంలో సూపర్‌వైజర్లు కల్లు రేణుకారెడ్డి,రమణ అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా డిండి ఎల్లగడ్డ తండా అంగన్వాడీ సెంటర్‌లో అదేవిధంగా దర్గావీధి అంగన్వాడి సెంటర్‌లో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన గ్రామ సర్పంచి మేకల సాయమ్మ కాశన్న మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాలలో ఎదగాలని ఈ సందర్భంగా తెలిపారు. అమ్మఒడి ద్వారా అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసనలు చేయడంతో పాటు మహిళలకు సీమంతం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అని ఈ సందర్భంగా తెలిపారు గర్భిణీలు బాలింతలకు గేమ్స్ నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఏటి రాధికాకృష్ణ, బుషిపాక వెంకటయ్య, అంగన్వాడీ టీచర్లు చంద్రకళ, సత్యవాణి, మంగమ్మ, లావణ్య, గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

# ప్రమాద సమయాల్లో వీడియోల కన్నా ప్రాణాలు కాపాడటమే మిన్న

## మానవతా దృక్పధంతో సాయం అందించాలి

## సిపిఆర్ చేసే విధానంపై మాక్ డ్రిల్

## యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పాండర్ ట్రైనింగ్




నార్కట్‌పల్లి, మార్చి 6 (ప్రభాతవార్త)

జాతీయ రహదారిపై జరుగుతున్న జరుగుతున్న ప్రమాదాలలో గాయపడుతున్న వ్యక్తులకు అక్కడి చుట్టుప్రక్కలవారే ప్రాణదాతలుగా మారవచ్చని, ప్రమాదాలు జరిగినప్పుడు చుట్టూ చేరి వీడియో తీయడం కాకుండా వారిని రక్షించడానికి చేయవలసిన అన్ని ప్రయత్నాలు చేయాలని అడిషనల్ ఎస్పి కె.ఆర్.కె ప్రసాద్ రావు అన్నారు.సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వివేరా హోటల్‌లో అడిషనల డిజిపి బి.శివధర్ రెడ్డి (రోడ్డు భద్రతా విభాగం) సూచనల మేరకు ఈఎమ్ఆర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ డిఎస్పీ చంద్రభాను (డిజిపి కార్యాలయం), సిపిఆర్ విభాగం సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.నార్కట్‌పల్లి పట్టణ , మండల పౌరులు, ధాబా నిర్వాహకులు, ఆర్ ఎం పి డాక్టర్లు, డ్రైవరుల,చిరు వ్యాపారస్తులు తదితరులకు "యాక్సిడెంట్ ఫస్ట్ రెస్పాండర్ ట్రైనింగ్ " ఇచ్చారు.ప్రమాద సమయాలలో ప్రతి ఒక్కరూ కూడా జాగ్రత్తగా ఉండాలని, ఆపత్కాలంలో ప్రమాదాలు జరిగినపుడు నాకేందుకులే అనుకోకుండా సత్వరమే స్పందించ ఇసకాలంలో ప్రధమ చికిత్స చేయాలని, ఒక వేళ హార్ట్ ఎటాక్ సమస్య వస్తే సిపి ఆర్ (గుండె పున: ప్రారంభం అయ్యేలా) చేయడం వల్ల ఒక కుటు ంబాన్ని కాపాడిన వారవుతారని తెలుపుతూ చికిత్స మరియు సిపి ఆర్ చేసే విధానాన్ని మాక్ డ్రిల్ రూపంలో వివరించారు. అన్నారు.అనంతరం కార్యక్రమానికి హాజరయి శిక్షణ పొందిన వారికి ధృవపత్రాలను అందజేశారు.కార్యక్రమంలోనార్కట్పల్లి సిఐ శివరాం రెడ్డి, ఎస్సై రామకృష్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంట్ల నర్సిరెడ్డికి నివాళులు

నార్కట్‌పల్లి, మార్చి 6 (ప్రభాతవార్త)



మండలంలోని జువ్విగూడెం గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ గంట్ల నర్సిరెడ్డి అకాల మృతి చెందగా జిల్లా పరిషత్ ఛైర్మన్ బండ నరేందర్ రెడ్డి స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో పంచాయితీ రాజ్ మినిస్టీరియల్ రాష్ట్ర అధ్యక్షుడు ఏపాల సత్యనారాయణ రెడ్డి, బసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గద్దపాటి సైదులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# యువతకు ప్రాధాన్యతనిస్తాం

నార్కట్‌పల్లి, మార్చి 6 (ప్రభాతవార్త)

తెలంగాణ లో యువత కొరకు ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నామని, రానున్న భవిష్యత్తులో వారి పాత్ర కీలకమని రాష్ట్ర ఐటి మంత్రి కేటీఆర్ అన్నారు.సోమవారం బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ మంత్రిని కలిసి మండలంలో పలు సమస్యలపై వివరించి నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, యువత ఈ విధంగానే తమ



ప్రాంతాల అభివృద్ధికి ముందుకు రావాలని అన్నట్లు ఆయన తెలిపారు.

# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై ఎస్పీకి ఫిర్యాధు చేసిన కాంగ్రెస్ నేతలు

నల్లగొండ టౌన్, మార్చి 6 ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారుడు చెరుకు సుధాకర్‌పై దుర్భాషలాడిన, చంపుతానని బెదిరించిన భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ జడ్పీటీసి తండు సైదులుగౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం డాక్టర్ చెరుకు సువాహస్, మాజీ జడ్పీటీసి తండు సైదులుగౌడ్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమళ్ల శంకర్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణతో కలిసి జిల్లా ఎస్పీ అపూర్వరావుకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై ఫిర్యాధు చేశారు. ఈ సందర్భంగా తండు సైదులుగౌడ్ మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేస్తే ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ చేయలేదని, ఆయనను అరెస్టు చేయలేదని అందుకే జిల్లా ఎస్పీని కలిసి విన్నవించామన్నారు. తక్షణమే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అరెస్టు చేసి చెరుకు సుధాకర్‌కు, ఆయన కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఏ బహుజన నాయకుడు ఎదిగినా ఓర్వలేనితనం వెంకటరెడ్డిది అన్నారు. చెరుకు సుధాకర్‌కు పిసిసి పదవి ఇవ్వడం కోమటిరెడ్డి వెంకటరెడ్డికి గిట్టదనే తతంగానికి తెరలేపారన్నారు. ఒక ఎంపిగా ఉండి నీతి నిజాయితీతో విలువలు లేకుండా అహంభావంతో ఒక ఉద్యమకారునిపై మాట్లాడడం



కోమటిరెడ్డి వెంకటరెడ్డి అజ్ఞానానికి నిదర్శనమన్నారు. చెరుకు సుధాకర్ తనయుడు సుహావాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ చెరుకు సుధాకర్ కుటుంబానికి వెంకటరెడ్డి నుండి ప్రాణహాని ఉందని, మాకు రక్షణ కల్పించాలని ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో పందుల సైదులు, శ్రీకాంత్‌గౌడ్, గుండాల మల్లేష్, వడ్డెబోయిన సైదులు, అయితగోని జనార్ధన్‌గౌడ్, మొగుళ్ల వినోద్‌కుమార్, కారింగు నరేష్, కొ ంపెల్లి రామన్నగౌడ్, యూసుఫ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# అవకతవకలపై విచారణ చేపట్టాలి

నల్లగొండ టౌన్, మార్చి 6 ప్రభాతవార్త

పట్టణంలో జరిగిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై విచారణ చేసి రీ సర్వే చేసి అర్హులైన పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని పట్టణంలోని 48 వార్డులకు సంబంధించినటువంటి లబ్దిదారులతో సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర ్భంగా బిజెపి రా ష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ మాటా ్లడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని 13 వేలకు పైగా ధరఖాస్తులు తీసుకుని కొద్ది మందినే అర్హులుగా ప్రకటించి మిగిలిన అనర్హులుగా ప్రకటించడం ఏ ప్రాతిపదికన అర్హులుగా ప్రతిపాదించారని అధికారులను నిలదీశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పిన వారికి మాత్రమే అర్హులుగా ప్రకటించారని, ఎటువంటి గైడ్‌లైన్స్ లేకుండా అర్హత జాబితాను తయారు చేయడం చూస్తుంటే అధికారులు, అధికార పార్టీ నాయులకు తొత్తులుగా పనిచేస్తున్నారని అర్థమవుతుందన్నారు. దీనిపై వెంటనే పూర్తి స్థాయిలో విచారణ జరిపి అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, బండారు ప్రసాద్, వీరెల్లి చంద్రశేఖర్, పోతేపాక సాంబయ్య, నిమ్మల రాజశేఖర్, చెన్నమనేని రాములు, దాయం భూపాల్‌రెడ్డి, గుర్రం వెంకన్న, బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, దాసరి సాయి, ఐతే రాజు, కొండేటి సరిత, సయ్యద్ భాషా, యాదగిరిచారి, కన్మంతరెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి, మొరిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి ఉత్తమ్ సహకారం మరువలేనిది

పాలకవీడు, మార్చి 6 ప్రభాతవార్త



మండల అభివృద్ధికి విశేష రీతిలో నిధులు మంజూరు చేస్తున్న నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారం మరువలేనిదని ఎంపిపి భూక్యా గోపాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రూ. 8 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ ం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల నుండి పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయలు మంజూరు చేయించిన ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెబుతున్న బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో మౌళిక సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బెట్టెతండా సర్పంచ్ మాలోతు మోతీలాల్‌నాయక్, ఎంపిటిసి మీసాల ఉపేందర్, కార్యదర్శి జ్యోతి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకే షీ టీమ్స్

పాలకవీడు, మార్చి 6 ప్రభాతవార్త



మహిళల రక్షణకే షీ టీమ్స్ కృషి చేస్తున్నాయని ఇంచార్జి డిఎస్పీ పెరిక నాగభూషణం పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ షీ టీమ్స్, సైబర్ నేరాలపై అవగాహన, మానవ అక్రమ రవాణా, మహిళలు, పిల్లల భద్రత గురించి అవగాహన కల్పించారు. పోలీస్ కళా బృందం చేత షీ టీమ్స్, మహిళల భద్రత, మానవ అక్రమ రవాణా, లింగ వివక్షత, 100 డయల్ గురించి పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, షీ టీమ్ ఎఎస్ఐ పా ందునాయక్, ప్రధానోపాధ్యాయుడు బాలు, షీ టీమ్ సిబ్బంది శివరాం, వెంకటేశ్వర్లు, ప్రేమ్‌కుమార్, రవి, జానిపాషా, కళాబృందం ఇంచార్జి యల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, నాగార్జున, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే నోముల భగత్

పెద్దవూర, మార్చి 6 ప్రభాతవార్త:



పెద్దవూర మండలం, చలకుర్తి గ్రామంలో గంగమ్మ తల్లి జాతరకు గ్రామస్తులు ఆహ్వానం మేరకు హాజరై అమ్మవారిని దర్శించుకుని నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి, రా ష్ట్ర నాయకులు కర్న బ్రహ్మారెడ్డి, వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రాజేష్‌నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ కిషన్‌నాయక్, నాయకులు కొట్టే బాలయ్య, శంకర్, రామకృష్ణ, విజయ్, సైదయ్య, శ్రవణ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న ప్రతిష్ఠా మహోత్సవాలు

నార్కట్‌పల్లి, మార్చి 6 ప్రభాతవార్త



మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో హాసిని ఎస్టేట్స్‌లో గల వాసవి శాండల్ కౌంటీలో నిర్వహిస్తున్న శ్రీ గోగులమ్మ అమ్మవారి ఆలయ జీవధ్వజ శిఖర విగ్రహా ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగ ఆక ొనసాగుతున్నాయి.ఉత్సవాలలో భాగంగా సోమవారం గోపూజ, వేదస్వస్తి, గవ్యాంత పూజలు, మార్జనలు,వాస్తుపూజ, వాస్తు హోమ, వాస్తు బలి, పర్యగ్ని కరణం, లక్షణోద్ధరణ, చండీ పారాయణ, గ్రామ ప్రదక్షిణం, నీరాజనం, మంత్రపుష్పం, తర్ద ప్రసాద వితరణ అనంతరం అన్నప్రసాద వితరణ ఎస్టేట్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కుంచారపు నవీన రవి దంపతుల ఆధ్వర్యంలో వేదోక్తంగా నిర్వహించారు.సాయంకాలం పూజా కార్యక్రమాలలో భాగంగా వేద స్వస్తి, నిత్యోపాసన, జలాధివాసం, సముద్ర నదీ జలాలతో అధివాసం, అధివాసాంగ హోమములు, నీరాజనం, మంత్రపుష్పం, తర్ద ప్రసాద వితరణ నిర్వహించారు.గురువారం వరకు జరుగు ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని రవి దంపతులు కోరారు.

## షాపులకు అద్దె ప్రాతిపదికన టెండర్లు

నార్కట్‌పల్లి, మార్చి 6 ప్రభాతవార్త

నార్కట్‌పల్లి, చౌటుప్పల్ బస్ స్టేషన్‌లలో ఖాళీగా ఉన్న షాపులకు అద్దె ప్రాతిపదికన టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు నార్కట్‌పల్లి డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆక్షన్ టెండర్ పత్రాలను అందజేయడానికి ఆఖరి తేది ఈ నెల 16 కాగా మానువల్ పార్ట్‌ను ఈ నెల 17 అని, సంబంధించిన వివరాలను డిపో మేనేజర్ కార్యాలయంలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అమ్మబడునని, ఆసక్తి గలవారు ఆఫీస్ సూపరింటెండెంటును సంప్రదించాలని కోరారు.

## బిఆర్ఎస్ అత్యవసర సమావేశం

నల్లగొండ టౌన్, మార్చి 6 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ అత్యవసర సమావేశాన్ని సోమవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డిలు ఈ సందర్భంగా నల్లగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా చీర పంకజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా బోనగిరి దేవేందర్‌లతో పాటు 59 మందితో పట్టణ కమిటీని ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని, ప్రభుత ్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను మరోమారు అధికారంలోకి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, బక్క పిచ్చయ్య, ఫరీదుద్దీన్, మైనం శ్రీనివాస్, నేతి రఘుపతి, కంచనపల్లి రవీందర్‌రావు, జమాల్‌ఖాద్రి, వనపర్తి జ్యోతి, ఖయ్యుమ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి యూత్ క్లబ్ ఎన్నిక

కోదాడ రూరల్, మార్చి 6 ప్రభాతవార్త

కోదాడలో నూతనంగా వాసవి యూత్ క్లబ్‌ను ఎన్నుకున్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 104ఎ కేబినెట్ మీటింగ్ ఆర్ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. క్లబ్ అధ్యక్షులుగా బెలెద భరత్‌కుమార్, ఉపాధ్యక్షులు వంగవీటి భరత్ చంద్ర, ప్రధాన కార్యదర్శిగా ఉప్పల నవీన్, కోశాధికారిగా యాదా కిరణ్, సలహాదారులుగా అనంతచక్రవర్తిలను ఎన్నుకున్నారు. రీజనల్ చైర్మన్ జగిని ప్రసాద్, పైడిమర్రి సతీష్, దోగుపర్తి హైమావతి, బండారు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## భయాందోళనలు వీడితే విజయం సాధ్యం

అనంతగిరి, మార్చి 6 ప్రభాతవార్త



వైఫల్యం విజయానికి తొలి సోపానమని, విద్యార్థులు వైఫల్యం చెందని సహజమని మానసిక వికాస నిపుణులు చారుగండ్ల రాజశేఖర్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన అనంతగిరి, మండల పరిధిలోని పాలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ వైఫల్యం విజయానికి వ్యతిరేకం కాదని, విజయంలో ఒక భాగమేనన్నారు. విద్యార్థులకు పరీక్షలు అనగానే కొంత మేరకు భయం, ఆందోళన కలగడం సహజమేనన్నారు. విద్యార్థుంతా భయాన్ని వీడి ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం సాధించడం తథ్యమన్నారు. విద్యార్థులు సాంకేతికతను పెంచుకుని ఆంగ్ల భాషపై పట్టు సాధించాలన్నారు. వైఫల్య గాథలు, మానసిక ప్రశాంతత, సమయ పాలన, పుస్తక పఠనం, ఆత్మవిశ్వాసం, పరిపూర్ణతా సాధనా మార్గాలు, యోగా వంటి అంశాలను ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, లింగారెడ్డి, ఉపాధ్యాయులు సుకన్య, శ్రీనివాసరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్‌లో డేటా స్ట్రక్చర్‌పై వర్క్‌షాప్

అనంతగిరి, మార్చి 6 ప్రభాతవార్త




స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్య ంలో కంప్యూటర్ డేటాస్ట్రక్చర్స్ అను అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల పూర్వ విద్యార్థి, అసిస్టెంట్ ప్రొఫెసర్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెకా ్నలజి తిరుచనాపల్లి డాక్టర్ జక్కేపల్లి హనుమకుమార్ పర్య వేక్షించారు. వివిధ రకాల డేటా స్ట్రక్చర్లను ఎటువంటి అప్లికేషన్స్‌లో వాడాలి, ప్రాంగణ ఎంపికల్లో డేటా స్ట్రక్చర్స్ ఎలా దోహదపడతాయో కూలంకుషంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 240 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి శివప్రసాద్, సిఎస్ఈ విభాగాధిపతి జి. శ్రీనివాసరావు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్. విద్యాసాగర్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రసాద్, వైవిఆర్ నాగపవన్, మురుగేశన్ తదితరులు పాల్గొన్నారు.

## నాగభూషణం మృతి పార్టీకి తీరని లోటు

కోదాడ రూరల్, మార్చి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని రామ లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాముల నాగభూషం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి



అన్నారు. సోమవారం ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కొప్పుల సాగర్‌రెడ్డి, గంగిరెడ్డి, కన్నారెడ్డి, కొప్పుల సుభాష్‌రెడ్డి, పాముల సుందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న లబ్దిదారుల

### ఎంపికకు ఇంటర్వ్యూలు

కోదాడ టౌన్, మార్చి 6 ప్రభాతవార్త

కోదాడ పురపాలక సంఘ పరిధిలో మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ఆర్థిక సహాయం కొరకు ధరఖాస్తులు చేసుకున్న లబ్దిదారులను ఎంపిక చేయడానికి గాను ఈ నెల 10న మెప్మా కార్యాలయంలో బ్యాంకు అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ధరఖాస్తుదారులంతా ఆధార్ కార్డు, ఆహార భద్రతా కార్డు, కుల, ఆదాయ, విద్యార్హతలకు సంబంధించిన, ధరఖాస్తుతో జతపర్చిన ధృవపత్రాలన్నీ ఒరిజనల్ సర్టిఫికెట్‌లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## ఘనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల జన్మదిన వేడుకలు

నేరేడుచర్లటౌన్ మార్చి 6 ప్రభాతవార్త



సూర్యపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను నేరేడుచర్ల శాఖ గ్రంథాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్‌గుర్రం మార్కండేయ కేక్ కట్ చేసి అనంతరం మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో ప్రగతిపథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉద్యోగ నియామకాలలో గ్రంథాలయంలో చదువుకుంటున్న విదా ్యర్థినీ విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందుబాటులో ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఇంఛార్జ్ గ్రంథాలయ అధికారి లలితాదేవి, కార్యదర్శి నక z గిరిబాబు, కమిటి సభ్యులు పిల్లలమర్రి పుల్లారావు, ఎస్‌కె.బషీర్, ఎస్‌కె.లతీఫ్, కాలం నాగయ్య, రమాదేవి, సిబ్బంది కిట్ట హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


## రేపు కనకదుర్గ దేవాలయ 20వ వార్షికోత్సవం

చిట్యాల, మార్చి 6 ప్రభాతవార్త

పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో ఈ నెల 8వ తేదీ బుధవారం 20వ వార్షికో మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శీల సత్యనారాయణ తెలిపారు. దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆచార్యత్వంలో ఉదయం 5 గంటలకు వార్షికోత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరవుతారని తెలిపారు. డైరెక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ద విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి, ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నరేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మోతె, మార్చి 6, ప్రభాతవార్త:



మండల పరిధిలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ఉత్సాహంగా పాఠాలను బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని, విద్య ద్వారా బంగారు భవిష్యత్తు సాధ్య మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటేష్, రాంబాబు, వెంకటేశ్వర్లు, నర్సయ్య, కిరణ్, మరయ్య, ఉషారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన సివిల్ సప్లయ్ అధికారులు

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని బండ్లపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు, పచ్చదనం పరిశుభ్రత పల్లె ప్రకృతి వనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ లీడర్ శ్రద్ధపాల్, మమత చౌదరి, ఆయుష్మాన్, అభిషేక్, హర్షవర్ధన్‌సింగ్, పంచాయతి కార్యదర్శులు, విఆర్ఏలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెరుకు సుధాకర్‌కు క్షమాపణ చెప్పాలి

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన కాంగ్రెస్ పార్టీకి చెందిన బడుగు బలహీన వర్గాల నాయకులు చెరుకు సుధాకర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బిసి నాయకులు సామాజిక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెరుకు సుధాకర్ కొడుకుకు ఫోన్ చేసి ఇష్టం వచ్చినట్లు అనుచిన వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో చెరుకు సుధాకర్ పాత్ర ఎంత ఉందో ప్రజలకు తెలుసునని ప్రజల సమస్యల కోసం బడుగు బలహీన వర్గాల నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడానికి కృషి చేస్తున్న క్రమంలో అతనిని బూతులు తిట్టడం సబబు కాదన్నారు. కోమటిరెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ సామాజిక రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య, జంబుదీప జన సమితి రాష్ట్ర కన్వీనర్ పత్తెపురం యాదగిరి, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు కిష్టునాయక్, శ్రీను నాయక్, గాదరబోయిన లింగయ్య, అంబటి మహేష్, పోరేల్ల విప్లవ్, కృష్ణమూర్తి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్‌రావును పరామర్శించిన కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



బిజెపి రాష్ట్ర నాయకులు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామ వాసి నెమరుగొమ్ముల గౌతమ్‌రావు తల్లి నెమురుగొమ్ముల శారద ఇటీవల మృతి చెందారు. ఆమె దశదిన కార్యక్రమం సందర్భంగా సోమవారం కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి గౌతమ్‌రావును వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శారద దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జీ కడియం రామచంద్రయ్య, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్‌రావును పరామర్శించిన ఎమ్మెల్యే కిషోర్

తిరుమలగిరి 06 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన నెమురుగొమ్ముల గౌతమ్‌రావును తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సోమవారం పరామర్శించారు. గౌతమ్‌రావు తల్లి శారద ఇటీవల మృతి చెందారు. వారి దశదినకర్మ సందర్భంగా వారి ఇంటి వద్ద శారద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కిషోర్ వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీస్‌కుమార్, కల్లేట్లపల్లి శోభన్‌బాబు, తునికిపాటి రాంబాబు, తదితరులు ఉన్నారు.

# తిరుగులేని అధిక్యతతో ఆలేరులో గులాబీ జెండా ఎగురవేస్తాం

*గుండాల, ప్రభాతవార్త :*

వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని అధిక్యంతో ఆలేరు నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేస్తామని ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి కార్యకర్తల మధ్య కుండ బద్దల కొట్టినట్లు చెప్పారు. సోమవారం ఆమె గుండాల మండలం కేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ .. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. కేసిఆర్ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనులే తమను వచ్చే ఎన్నికల్లో అఖండ విజయంతో గెలిపిస్తాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. సుద్దాల పారపెల్లి మధ్య రూ.25 కోట్లతో బ్రిడ్జి నిర్మించడం జరిగిందని, ఆలేరు నుండి వయా జీడికల్లు మీదుగా మోత్కూరు వెళ్లే బీటీ రోడ్డును రూ.45 కోట్లతో డబుల్ రోడ్డుగా మార్చడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కొత్త పాత తారతమ్యం లేకుండా సమిష్టిగా ఉండి ప్రతిపక్షాలకు డిపాజిట్లు దక్కకుండా సైనికుల వలే పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ మాట్లాడుతూ.. కేసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలు, అభివృద్ధి పథకాలు తిరుగులేని ఆధిక్యంతో రాష్ట్రంలో మరోమారు బిఆర్ఎస్ ప్రభుత్వం రికార్డు మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకందారుల ఫెడరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్,



డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జడ్పీటీసీ పోనుకొండ్ల లక్ష్మీరాములు, జిల్లా కో.ఆప్షన్ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, ఎం.డీ ఖలీల్, మార్కెట్ వైస్ చైర్మన్ బోగాల శ్రీనివాస్, ఎంపీపీ వైస్ చైర్మన్ మహేశ్వర్ మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీలు మందడి రామకృష్ణారెడ్డి, గడ్డమీది పాండరి, మాజీ ఎంపీపీ సంఘీవేణుగోపాల్, సర్పంచ్‌ల, ఎంపీటీసీల ఫోరం కన్వీనర్లు దార సైదులు, బొంగు శ్రీశైలంయాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ గొంగిడి మల్లారెడ్డి, యూత్ బిఆర్ఎస్ అధ్యక్షులు పట్ల రంజిత్‌రెడ్డితో పాటు నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనాయకులు, సర్పంచ్‌లు, పీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్‌విండో చైర్మన్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీగా కోమటిరెడ్డిని అనర్హుడిగా ప్రకటించాలి

*చిట్యాల రూరల్, మార్చి 6 ప్రభాతవార్త*

అసభ్య పదజాలంతో మాట్లాడుతూ తనను చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడుతున్న కాంగ్రెస్ సీనియర్ నేత, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే ఆ పదవికి అనర్హుడిగా ప్రకటించాలని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్‌గౌడ్ డిమాండ్ చేశారు.



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో తన తండ్రి చెరుకు ఉషాగౌడ్ వర్ధంతి కార్యక్రమంలో సోమవారం ఆయన పాల్గొని నివాళులర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎంపీ కోమటిరెడ్డికి తనతో ఎలాంటి వైరం లేకున్నా తనతో పాటు తరుచుగా కాంగ్రెస్ పెద్దలను ఇష్టానుసారంగా తిడుతూ పార్టీ ఉనికిని దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నాడని ఆరోపించారు. పార్లమెంట్ సభ్యుడిగా పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా ఉన్న వెంకటరెడ్డి నా కుమారుడు సుహాస్‌కు ఫోన్ చేసి చ‌ంపుతానని, ఆసుపత్రిని కూలుస్తానని అసభ్య పదజాలంతో బెదిరించిన ఆడియో కాల్ రికార్డు పార్టీ అధిష్టానానికి అందజేసి ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు. నయీం లాంటి వాడే నన్ను ఏం చేయలేకపోయాడు, కోమటిరెడ్డి ఏమి చేస్తాడన్నారు. నా వెంట అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని, ఎలాంటి బెదిరింపులకు దిగినా భయపడేది లేదని, పార్టీ నిబంధనలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.

**స్వంత పార్టీ నేతలపైనే కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కోమటిరెడ్డి:**

ప్రతిపక్ష పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్‌లపై పోరాటం చేయాల్సిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మా నాయకుడు వెంకటరెడ్డి స్వంత పార్టీకి చెందిన ఉద్యమకారులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకు సుధాకర్‌గౌడ్‌పై కక్షపూరితంగా అసభ్య పదజాలంతో బెదిరింపులకు దిగడం సరైంది కాదని టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు.



ప్రజాస్వామ్య వ్యవస్థలో రెచ్చగొట్టే ధోరణిలో కోమటిరెడ్డి వ్యవహరించడంతో పార్టీకి చెందిన బిసి, ఎస్సీ, ఉఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన వారు సందిగ్ధంలోకి వెళ్లే పరిస్థితి ఉందని వాపోయారు. గతంలో తాను పార్టీ నాయకుడు, ఎంపి కోమటిరెడ్డి పట్ల మర్యాదగా వ్యవహరించలేదని క్షమాపణలు చెప్పించుకున్న ఆయన బీసీ వర్గానికి చెందిన సుధాకర్‌గౌడ్ పట్ల వ్యవహరించిన తీరును పునరాలోచన చేసుకుని ఏమి సమాధానం చెబుతాడో చూస్తామన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి పున్నా కైలాష్‌నేత మాట్లాడుతూ బీసీ కులానికి చెందిన సుధాకర్‌గౌడ్‌పై కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఏ భాష అయితే మాట్లాడాడో తాను కూడా గాంధీభవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో అదే విధంగా మాట్లాడానని ఆయన క్షమాపణ చెబితే తాను కూడా తన మాటలను వెనక్కి తీసుకుంటానని స్పష్టంగా చెప్పారు. వెంకటరెడ్డి ఎంపీగా తన ఎన్నికకు సహకరించిన బీసీ, ఎస్సీ వర్గాల ప్రజలు ఆయన వ్యవహరిస్తున్న తీరు పసట్ల అసహనానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మాజీ ఎమ్మెల్యే అనిల్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బెల్లయ్యనాయక్, గోమాసే శ్రీనివాస్, ఎండి రియాజ్, అయోధ్యరెడ్డి, చరణ్ కౌశిక్, పోకల దేవదాసు, డీసీసీ జిల్లా అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, అరుణోదయ కళాకారిణి విమలక్క, జలసాధన సమితి అధ్యక్షుడు దుశ్చర్ల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్మల విజయ్‌కుమార్‌గౌడ్, ప్రజా సంఘాల నాయకులు పందుల సైదులుగౌడ్, బుస్సు మధుసూదన్, శివశెట్టి గౌరయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో మహిళలకు రక్షణ కరువు

*రాజాపేట ప్రభాతవార్త:*

బిఆర్ఎస్ ప్రభుత్వంలో, కేసీఆర్ పాలనలో మహిళలకు రక్షణ, ప్రాధాన్యత కరువైందని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి విమర్శించారు. సోమవారం ఆమె వివరాలు చెబుతూ త్రినేత్ర ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ నాయకులు పరమేశ్వరి శంషాబాద్‌ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు హాజరైన యాదాద్రి బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బుల్లెట్ మాధురి మాట్లాడుతూ.. మహిళలకు తెలాస ప్రభుత్వంలో రక్షణ కరువైంది. ఇకనైనా మహిళా లోకంలో కళ్లు తెరవాలని, ఎవరో వస్తారు, ఏదో చేస్తారు మనకు న్యాయం జరుగుతుంది అనే భ్రమ నుండి బయటకి రావాలన్నారు. ఎవరికి వారే ధైర్యం, రక్ష, ఆత్మ స్థైర్యాన్ని కోల్పోకుండా మరో రాణి రుద్రమ్మ, సమ్మక్క సారక్కల వలె పోరాటం చెయ్యాలన్నారు. శక్తిని అంతటినీ కూడబెట్టి అమ్మాయిల జోలికి వచ్చే ఆకతాయిల మీద పంజా విసరాలని ధైర్యన్ని నూరి పోశారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ బుల్లెట్ మాధురిని శాలువా, మేమెంటోతో ఘనంగా సత్కరించారు. తనని ముఖ్యఅతిథిగా పిలిచిన పరమేశ్వరికి




కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు బీజేపీ మహిళా మోర్చా తరుపున పరమేశ్వరికి బుల్లెట్ మాధురి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాధవి, హైమవతి, జ్యోతి, నాగాశ్రీ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

*చింతలపాలెం మార్చి 6 ప్రభాతవార్త*



ఆలయాల అభివృద్ధికి, సాంస్కృతి సంప్రదాయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేసు_ందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో శ్రీతిరుపతమ్మ అమ్మవారి 20వవార్షికోత్సవ తిరునాళ్ల కళ్యాణ మహోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం వృషభరాజుల బండలాగుడు ప్రదర్శనలను,అదేవిధంగా దేవాలయ ప్రాంగణంలో ఏరా ్టుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని, మంచినీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రతి సంవత్సరం గ్రామస్థులందరు ఐకమత్యంగాఈ మహోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అన్నపురెడ్డి పద్మావతి, ఎంపిపి కొత్తమద్ది వెంకటరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ రంగారావు, నక్కగూడెం ఎంపిటిసి సైదిరెడ్డి, ఆలయ చైర్మన్ గున ్గం రమాదేవి, ఆలయధర్మకర్త గున్నం విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్యులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


రేబల్లె గ్రామంలో...

రేబల్లె గ్రామంలో శ్రీవెంకటేశ్వర గంగాపార్వతి సమేత శ్రీశారద చంద్రమౌళీశ్వరస్వామివారికి సోమవారం ఉదయం సుప్రభాతసేవ, రుద్రాభిషేకాలు, గోపూజ, పుణ్యాహవచనం, దీక్షరాధన, నిత్య బలిహరణ, మహానివేదన, నీరాజనమంత్రపుష్ప వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు యజ్ఞాచార్యులు కొంకపాని సుబ్రహ్మణ్యశాస్త్రి, గ్రామ పురోహిత తులుఆంజనేయశర్మ, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీరామ చంద్రమౌళీశ్వరశర్మ చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎంపి.లక్ష్మణరావు తెలిపారు. ఈ పూజలలో ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొనా ్నరు.

# లే అవుట్‌కు పర్మిషన్లు లేవని హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేసిన అధికారులు

**వార్త ఎఫెక్ట్..**

*చింతలపాలెం మార్చి 6 ప్రభాతవార్త*



ఈనెల 3వ తేదీన వార్త తెలుగు జాతీయ దినపత్రికనందు ప్రచురితమైన పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ వెంచర్లు శీర్షికపై అధికారులు స్పందించారు. వజినేపల్లి రెవిన్యూ శివారులోని సర్వేనెం.52లో ఎటువంటి అనుమతులు లేకుండా ఏరా ్టు చేసిన లే అవుట్‌కు పులిచింతల ప్రాజెక్ట్ కాలనీ పంచాయితీ కార్యదర్శి షేక్.రఫీ లే అవుట ్కు అనుమతులు లేకుండా ఏరా ్టు చేసిన వెంచర్‌కు హెచ్చరిక నోటీస్‌ను అంటించడం జరిగిందన్నారు. ఈ లే అవుట్‌పులిచింతల కాలనీ గ్రామపంచాయితీ పరిధిలోకి వస్తుందని, డిటిసిపి, గ్రామపంచాయితీ అనుమతులు లేకుండా ఈ వెంచర్‌ను ఏరా ్టు చేశారని, ఇది అ క్రమ లే అవుట్‌గా గుర్తించబడిందన్నారు. ఇట్టి వెంచర్‌నందు ప్లాట్ల అమ్మకం,కొనుగోలు చేసిన ఎడల దానికి గ్రామ పంచాయితీ బాధ్యత వహించదని, అదేవిధంగా ప్లాట్లలో ఏదైనా నిర్మాణం చేసిన ఎడల దానిని నోటీసులు లేకుండా గ్రామపంచాయితీ వారిచే తొలగించబడుతుందని హెచ్చరిక సూచికను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జారీ చేసినట్లు పంచాయితీ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొమ్ము గురవయ్య, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.